ASTROLOGY :

WHY GROPING IN THE DARK when prof. D. Bir the great astro expert of Calcutta is back again at your service. Have your problems about Health, Marriage, Service, bright and dark days for business etc. etc. solved through him. One year reading detailed Rs. 7/- replies to 5 questions Rs. 3/-.

Send date and time of birth or time of writing the letter.

Prof. D. BIR, Palmist and Astrologer,
3, Mangoe Lane, Calcutta.

ఆంధ్రపత్రిక

౩౧౫౦

'A.V.' (Jablet) NERVINE TONIC
A POWERFUL REJUVENATOR for MEN

ఇది జీవసత్వముల నొసంగి ఆయుస్సును పెంచును. 2 అణాలు యిండియా పోస్టేజి స్టాంపులు పంపి వివరములతో శాంపిలు తెప్పించుకోవచ్చును. టాబులు యింగ్లీషులో ప్రాయాలి.

ఎన్. పి. హౌస్
బీడన్ స్ట్రీట్, — కలకత్తా 6.

The Andhra Patrika, Madras. } Regd No. M. 1118. Vol 35 No 71 SATURDAY 12th JUNE 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

కాశ్మీర్ విషయంలో భారతప్రభుత్వం మధ్య పెట్టవలసిన దేమీలేదు

రిహద్దుకు 3 మైళ్లు లోపలే వుండమని నైజాం సేనలకు ప్రభుత్వ ఉత్తర్వు

దుండగీళ్లను తరిమివేయడానికి ఒకరిప్రాంతంలో మరొకరిసేనలు ప్రవేశించవచ్చునని అన్వయం

కేంద్రరాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సంబంధాలు

నూత్న రాజ్యాంగ సిఫార్సులు: యు.పి.ప్రభుత్వఅసంతృప్తి

లక్నో, జూన్ 10: నూత్నరాజ్యాంగ ముసాయిదాలో రాష్ట్రములకు కేంద్రమునకు నడ్యే ఏర్పాటుచేసిన ఆర్థిక సంబంధములు రాష్ట్రముల శ్రేయస్సుపై గంగకర్రముగా ఉన్నవని యు. పి. ప్రభుత్వము అభిప్రాయపడుచున్నట్లు తెలియవచ్చినది.

ఆర్థికమంత్రి సర్ ఆర్. కె. షణ్ముఖం చెట్టిగారు లండన్‌నుంచి తిరిగివచ్చిన తరువాత జులైలో రాజ్యాంగ ముసాయిదా రచనాసంఘం తిరిగి సమావేశమగును.

ఈ సమావేశ కార్యక్రమములో, రాష్ట్రములకు కేంద్రమునకు మధ్య ఉంద్యలసిన ఆర్థిక సంబంధములనుకూడా చర్చనీయాంశముగా చేర్చవలసినదని కోరుచూ యు. పి. ప్రభుత్వం ఆర్థికశాఖకు ఒకలేఖ వ్రాసెను. తన దృక్పథమును బలపరచవలసినదని యు. పి. ప్రభుత్వం ఇతర రాష్ట్రప్రభుత్వమునకుకూడా విజ్ఞప్తి చేసినని తెలియుచున్నది. (యు. ప్రె)

కాంగ్రెస్ కార్యవర్గం న్యూఢిల్లీలో జులై 1, 2 తేదీలలో సమావేశమౌతుంది.

సంఘర్షణ అనివార్యమేననే భావంతో హైదరాబాద్‌నుంచి అసంఖ్యాకంగా హిందువుల వలస

హైదరాబాద్, జూన్ 10: భారత యూనియన్ సైన్యములతో సంఘర్షణ సంభవించే అవకాశములేకుండా చేసుకొనుటకై సరిహద్దు నుండి మూడుమైళ్లు లోపలికి మరలిరావలసినదిగా నిజాంప్రభుత్వము తన సేనలకు ఉత్తర్వు పంపినట్లు నేటిరాత్రి అధికారికంగా ప్రకటింపబడెను.

దుండగులను తరిముటలో హైదరాబాద్ సంస్థాన భూభాగం లోపలికి పోవలసివచ్చినా సందేహించవద్దని భారతప్రభుత్వం తన పోలీసు, సైనికదళాలకు పంపిన ఉత్తర్వుపై వ్యాఖ్యానించుచూ హైదరాబాద్ ప్రభుత్వోద్యోగి యిట్లనెను.

"దుండగులను తరిమివేయుటలో ఒక ప్రభుత్వమునుపదెందున సేనలు, పొరుగు ప్రభుత్వ భూభాగం సరిహద్దులను దాటే అధారం 1947 ఆగస్టుకుపూర్వం భారతదేశంలో వున్నది. హైదరాబాద్ భారతప్రభుత్వముల మధ్య యిది ఒక పరిపాలనా వ్యవహారానికి సంబంధించినయేర్పాటుగా పరిగణింపబడెను. ఈ యేర్పాటు యదార్థపు ఒడంబడికప్రకారం. ఉభయ ప్రభుత్వముల మధ్య యింకా అమలులోనే వున్నది."

హిందువుల వలస

భారత యూనియన్‌కు, నిజాంకు సంఘర్షణ అనివార్యమేననే భీతితో, హైదరాబాద్, సికింద్రాబాద్ నగరములలోని చాలా హిందూకుటుంబములు వలసప్రారంభించినవి. బ్యాంకులద్వారా చాలా డబ్బు భారత యూనియన్‌కు పంపబడుచున్నది. గత రెండు రోజులలో కొన్ని లక్షల మొత్తం పంపబడినట్లు తెలియుచున్నది. భారత కరెన్సీ రూపేణా డబ్బు చెల్లిస్తే నేగాని 'డ్రాఫ్టు'లను జారీచేయమని స్థానిక బ్యాంకుల అధికారులు అనుచున్నారు.

రజాకార్ల దోపిడీలు

న్యూఢిల్లీ, జూన్ 10: హైదరాబాద్ సంస్థాన పోలీసులు రజాకార్లు, గ్రామములపై దాడులను ఉధృతం చేసినట్లు వార్తలు వచ్చుచున్నవి. మే 21 వ తేదీన రజాకార్లు సంస్థాన పోలీసులు ఉస్మానాబాద్ జిల్లాలోని మసోబాచీ గ్రామంపై దాడిచేసి, 4,225 రూ.ల విలువగల ఆస్తిని అపహరించిరి. అదే గ్రామంలో ఒక యిల్లును తగులపెట్టిరి. ఉస్మానాబాద్ జిల్లాలో ఆఫ్‌సోనా గ్రామంపై దాడిచేసి హిందువులను చావచితకకొట్టిరి. హిందువుల యిండ్లను కొన్నింటి దోపిడీచేసి, అగ్గురు హిందువులను అరెస్టుచేసిరి.

దుధాని, టాల్నార్ గ్రామములకు చెందిన యిరువురి వర్తకులను 20 మంది రజాకార్లు మార్గమధ్యమున అడ్డగించి 1200 రూ.లను దోచుకొనిరి.

షోలాపూర్‌కు 45 మైళ్ల దూరంలో ఉన్న మాదల్గి అనే గ్రామంపై గూండాలు రజాకార్లు నిన్న దాడిచేయగా షోలాపూర్ జిల్లా పోలీసు దళమొకటి గూండాల దాడిని ప్రశంసా పాత్రంగా ప్రతిఘటించింది. ఈ సంఘర్షణలో 4 గురు రజాకార్లు హతమైనారు. ఇరువురు యూనియన్ పోలీసులు గాయపడినారు. గాయపడిన పోలీసులను షోలాపూర్ హాస్పిటల్‌కు చేతవేయబడిరి.

నైజాంతో లాయక్ అలీ ప్రభృతుల సమాలోచన

మంత్రివర్గ అత్యవసర చర్చ జరిగే సూచన

హైదరాబాదు, జూన్ 10: భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుటకు ఢిల్లీ వెళ్లిన నిజాం రాయబారవర్గము యీ మధ్యాహ్నం హైదరాబాద్‌కు తిరిగి వచ్చింది.

హైదరాబాదుకు వచ్చిన వెన్వెంటనే, రాయబారవర్గ నాయకుడు ప్రధాని అయిన మీర్ లాయక్ అలీ, నిజాం రాజ్యాంగ సలహాదారులైన సర్ వాల్టర్ మాంక్టన్ గారలు, నిజాం భారత యూనియన్ తగాదా ప్రస్తుతం యే ఘట్టంలో ఉన్నదీ వివరించేందుకై నైజాం నవాబుగార్లకు వెళ్లారు. లాయక్ అలీ, మాంక్టన్ గారలు రేపు మళ్ళీ ఒక పర్యాయం నైజాముని కలుసుకొనిన తరువాత, ముందు కర్తవ్యమేమిటో నిర్ణయించుకొనేందుకు మంత్రివర్గ ప్రత్యేక సమావేశాన్ని యేర్పాటు చేస్తారు. మొన్న ఢిల్లీ సంభాషణల పర్యవసానమునురించి అధికారవైఖరి యేమిటో స్పష్టంగా తెలియక పోయినప్పటికి, ఢిల్లీ సంభాషణలు అసంపూర్తిగా ఆగిపోయినవేగాని, భగ్నం కాలేదని అధికార వర్గాలవారు అభిప్రాయపడుచున్నట్లు కన్పిస్తున్నది.

జనవాక్యనిర్ధారణ అనే ప్రతిపాదనను చంకబెట్టుకొని, హైదరాబాద్ ప్రతినిధి వర్గము కొంతకాలమైన తరువాత మళ్ళీ ఢిల్లీకి వెళ్లవచ్చునని తెలుస్తున్నది. ఈ జనవాక్యనిర్ధారణ ప్రతిపాదన రాయబారాలలో కొత్త ఘట్టాన్ని సృష్టించగలదని గూడా అధికారవర్గాలవారు అభిప్రాయపడుచున్నారు.

లియాఖత్ అలీ అసందర్భారోపణలకు ప్రధాని నెహ్రూ సమాధానం

"దుండగీళ్లు చేసిన అమానుష కృత్యాలు కప్పిపుచ్చడానికి పాకిస్థానే తాపత్రయపడుతున్నది"

న్యూఢిల్లీ, జూన్ 10: "బాహాటంగా యుద్ధాన్ని ప్రకటించడం మినహా, కాశ్మీర్‌లో పాకిస్థాన్ చేతనైనంతా చేసెను. సంస్థానంపై దాడి సాగించే దుండగులకేగాక, సంస్థానంలోని తిరుగుబాటుదార్లకుగూడా సర్వవిధాలా సాయపడెను. పాకిస్థాన్ యింతచేసినప్పటికి, శాంతి నాకాంక్షించి, భారతదేశం అసాధారణమైన ఓర్మి ప్రదర్శించినది. పొరుగురాజ్యమైన పాకిస్థాన్‌తో మైత్రీభావంతో జీవించవలెననే యిప్పటికి మా ఆశయం. కాని, నిన్న పాకిస్థాన్ ప్రధాని లియాఖత్ అలీ చేసినటువంటి ప్రకటన, యీ ఆశయసిద్ధికి దోహదం కాజాలదు" అని భారత ప్రధానిపండిత జవహర్‌లాల్ నెహ్రూ నేడు ప్రకటించెను.

కాశ్మీర్ ఉపసంఘమునకు విస్తృతాధికారములను కల్పించుటపై, భద్రతామండలికి అధిక్షేపణ తెలుపుచూ భారత ప్రధాని పంపిన లేఖను విమర్శించుచూ, పాకిస్థాన్ ప్రధాని లియాఖత్ అలీఖాన్ నిన్న ఒకప్రకటన చేసెను. లియాఖత్ ప్రకటనకు నెహ్రూ నేడు చేసిన ప్రకటన జవాబు.

"జూన్ 6 వ తేదీన నేను భద్రతామండలి అధ్యక్షునికి పంపిన అధిక్షేపణ లేఖను విమర్శించుచూ, పాకిస్థాన్ ప్రధాని ఒక ప్రకటన చేసినట్లు పత్రికలలో చూచితిని. ఒడంబడికలను పాలించకుండుట, ముస్లింజాతిని హత్యచేయుట, లేక జునాఘడ్‌ను భారత యూనియన్‌లోచేర్చుట, మున్నగువాటిపై, భద్రతామండలికి పాకిస్థాన్ చేసిన ఫిర్యాదులలోని గుణాగుణములను నేను విమర్శించదలచలేదు. ఈ ఫిర్యాదులపై మా అభిప్రాయములను పదేపదే భద్రతామండలిలో ప్రకటించితిమి. అదిగాక నేను, నా సహచరులు చేసిన ప్రకటనలలోగూడా, పాకిస్థాన్ ఫిర్యాదుల విషయమై భారత ప్రభుత్వ అభిప్రాయములను స్పష్టీకరించితిమి. ఒడంబడికలను పాలించలేదని, ముస్లింజాతిని హత్యచేసినదని భారతదేశంపై పాకిస్థాన్ చేసిన ఫిర్యాదులు నిరాధారమైనవేనని మా అభిప్రాయం. ఈ ఫిర్యాదుల విచారణాధికారమును కాశ్మీర్ ఉపసంఘమునకు కల్పించుటపై నేను భద్రతామండలికి అధిక్షేపణ తెల్పుట, దేనినో మరుగుపుచ్చుటకేనని, పాకిస్థాన్ ప్రధాని చేసిన ఆరోపణ సరియైనదిగాదు. భారతదేశం దాచుకోవలసినదీ, లేక మరుగుపుచ్చగలిగినది యేమీలేదు. పాకిస్థాన్ ఫిర్యాదులను అంతర్జాతీయ సంఘం దర్యాప్తు చేయవలసిన అవసరముగాని కారణముగాని ఏమీ కన్పించదు. రుజువేమాత్రమూ లేని, యీ ఫిర్యాదులను, దర్యాప్తుచేసే హక్కు అధికారము అంతర్జాతీయ సంఘమునకు లేదనే మా అభిప్రాయము.

కాశ్మీర్ తగాయిదాను భారత ప్రభుత్వం భద్రతామండలికి నివేదించుటలో ఉద్దేశ్యం, మండలితీర్పు వచ్చేలోపుగా కొంత వ్యవధి లభించగలదని ఆ వ్యవధిలో పలే సైనికంగా విజయం సాధించి, కాశ్మీర్ తగాయిదాను తేల్చివేయవచ్చునని మేమనుకొనినట్లు పాకిస్థాన్ ప్రధాని ఆరోపించెను. భద్రతామండలికి, భారత ప్రభుత్వ ఫిర్యాదు స్వరూపమును, తత్వమును పరికించే యెడల లియాఖత్ ఆరోపణ సత్యదూరమైనదిగా కన్పించును. పాకిస్థాన్‌పై తాను చేసిన ఫిర్యాదు విషయమై సత్వర చర్యకు కడంగవలసినదిగా, భారత ప్రభుత్వం, భద్రతామండలిని పదేపదే అడిగెను. భద్రతామండలి సత్వర చర్య తీసుకొనలేక పోయినందుచే, అందుకు తప్పు భారతదేశానిది కాదు. అదిగాక, జమ్మూ కాశ్మీర్ సంస్థానమునుండి దుండగులను నిశ్శేషంగా తరిమివేసి శాంతిని పునరుద్ధరించుటకై తన సైనికచర్యలకు సంపూర్ణమైన స్వేచ్ఛ ఉంచుకొనే, భారతప్రభుత్వం, కాశ్మీర్ తగాయిదాను భద్రతామండలికి నివేదించెను. కాశ్మీర్ భారత యూనియన్‌లో చేరిన సంస్థానం. అందువల్ల సంస్థానంపై దాడి సాగించు దుండగులను తరిమివేసేహక్కు పూర్వత భారత ప్రభుత్వమునకు ఉన్నది. సహేతుకమైన మానవత్వ సాధనకై భారత ప్రభుత్వం తన సాధనసంపత్తిని వినియోగించడం గురించి లియాఖత్ అలీ ఫిర్యాదు

(2-వ పేజీ చూడుడు)

పాలస్తీనాకు రష్యన్ పరిశీలకులు

రష్యా ప్రతిపాదన: భద్రతామండలి నిరాకరణ

లేక్‌సక్సెస్, జూన్ 11: పాలస్తీనాలో 4 వారాలపాటు శాంతిని కాపాడుటకు యూదు అరబ్‌పక్షాలు ఒప్పుకొన్నందున, ఆ సందర్భములో సోవియెట్ మిలిటరీ పరిశీలకులనుగూడ పాలస్తీనా పరిస్థితులను గమనించుటకు అనుమతింపవలసినదని రష్యా గతరాత్రి భద్రతామండలిని అడుగగా అధిక సంఖ్యాకుల బలంతో మండలి నిరాకరించినది. ఐక్యరాజ్య మధ్యవర్తి కౌంట్ బెర్నాడోట్ తన పరిశీలకులను తానే నిర్ణయించుకొనునని మండలి తీర్మానించెను. బెర్నాడోట్‌కి సహాయకులుగా వెళ్లువారిని పరీక్ష చేయవలెనని రష్యా ప్రతినిధి గ్రోమిక్కో మండలిలో ఒక తీర్మానము ప్రతిపాదింపనున్నాడు. కాని మండలి పాలస్తీనా సమస్యను మంగళవారమువరకూ వాయిదా వేసినది.

పాలస్తీనాలో యుద్ధవిరమణ

లండన్, జూన్ 11: భద్రతామండలి మే 29 తేదీ తీర్మానం ప్రకారం, నేటి నుంచి పాలస్తీనాలోయూదులు అరబ్బులు నాల్గు వారములపాటు యుద్ధమును విరమించుచున్నారు. నేటి ఉదయం 6 గంటలనుండి వివిధ రంగములలో ఉభయ పక్షాల సేనలు కాల్పులను విరమించుచున్నవి. యుద్ధ విరమణ కాలమును, మరతులను తెలుపుచూ ఐక్యరాజ్య సమితి మధ్యవర్తి పంపిన వర్తమానములు యుద్ధ రంగంలో ఉభయపక్షాల సేనానులకు చేరినవి. ఫ్రెంచి, బెల్జియం, అమెరికన్ సైనిక సలహాదారులు కాన్సులర్ ట్రూస్ కమీషన్‌గా యేర్పాటైనారు. వీరికి, స్వీడిష్ ఉద్యోగస్థులైదుగురికి యుద్ధవిరమణ తనిఖీ ఒప్పగింత పెట్టబడెను.

ఈజిప్టు యుద్ధవిరమణ

ఈజిప్టుసేన నేటిఉదయం 8 గంటల నుంచీ యుద్ధమును విరమించెను. నాల్గు వారముల యుద్ధవిరమణ నేటినుంచీ ప్రారంభమైనదనుటకు సూచకముగా చరిత్రాత్మకమైన కైరోదుర్గములో బాకాలు ఊదబడినవి.

ఐక్యరాజ్యసమితి పాలస్తీనా మధ్యవర్తి కౌంట్ ఫోల్కే బెర్నాడోట్ ఈ రోజు ట్రాన్స్‌జోర్డాన్ రాజధానికి వచ్చును. రెపు జరూసలెంకువెళ్లి అక్కడినుంచి ఆదివారమునాడు రోడ్స్‌ద్వీపమునకు బయలుదేరును.

పాలస్తీనాకు శాశ్వతశాంతిని చేకూర్చుటకై తాను యేర్పాటు చేయదలచినశాంతి సమావేశమునకు స్థలనిర్దేశము చేయుటకే యీయన రోడ్స్‌ద్వీపమునకు లేవు అదివారంనాడు వెళ్లుచున్నది.

డేనిష్ నౌకాభంగం: ప్రయాణీకుల మరణం

కోపెన్‌హెగెన్, జూన్ 11: డేనిష్ ప్రయాణీకుల నౌక గ్రీన్‌లాండ్ జల్లెండు కొస్తాలో ఒక మంచుగుండుగనికి తాకి ఛిద్రమై పడేసరికి నిమిషాలలో మునిగిపోయింది. ఇందులో 400 మంది ప్రయాణీకులు వున్నారు. వీరిలో చాలామంది మరణించినట్లు తెలుస్తున్నది.

యూరప్ పునరుద్ధరణ పథకంతో స్టెర్లింగ్ నిల్వల రాయబారాల లంకె

పథక స్వరూపం తేలితేగాని లండన్ సమాలోచనలు పూర్తికావట

లండన్, జూన్ 10: రాయిటర్ ఆర్థిక సంపాదకుడు సిడ్నీ గాంపెల్ ఈ వర్తమాన మంపెను:

బ్రిటన్‌కూ ఇండియా పాకిస్థాన్లకు స్టెర్లింగు నిలువల విడుదల విషయమై జరుగుచున్న రాయబారములు సమాప్తమగుటకు అధమపక్షం ఇంకో రెండు వారాలైనా పట్టునని ఇక్కడ కొన్నివర్గములు అభిప్రాయపడుచున్నవి.

ఈ రాయబారముల ఫలితముగా మూడు లేక నాలుగేళ్లవరకూ వర్తించే ఒక ఒడంబడిక సాధింపబడవచ్చుననికూడా అనుకొనుచున్నారు. అయితే ఈ వదంతులను బ్రిటిషు ఉద్యోగులు ఇంకా ధ్రువపరచుటలేదు.

ఇండియా పాకిస్తాన్లు దీర్ఘకాలిక ఒడంబడికను వాంఛించుచున్నవన్న విషయం అందరికీ తెలిసినదే; బ్రిటిషు రాయబారులుకూడా ఈ కోరికను సూత్రప్రాయముగా ఆమోదింతురనుటలో సందేహములేదు.

పదేపదే స్వల్పకాలిక ఒడంబడికలు చేసుకొనడం ఉభయపక్షములకు అనవధరమైన ప్రయాసే. బ్రిటిష్ కోశాధ్యక్షునికి ఇండియా పాకిస్తాన్లు తమ దృక్పథములను అసందిగ్ధముగా వివరించినవనీ, కాని ఐతే బ్రిటన్ మాత్రం సరిగా యెంత ఇచ్చుటకు తనకు సత్తా ఉన్నదీ, ఇంకా విస్పష్టం చేయలేదనీ, తెలియుచున్నది. ఉభయపక్షములవారు తమ అన్యోన్య దృక్పథములను ఇప్పుడు పరిశీలించుకొనుచున్నారు.

మార్షల్ పథకం కింద ఎంత సహాయం వచ్చేదీ యింకా తేలకపోవుటచేతనే, తాను ఇండియా పాకిస్తాన్లకు ఎంత ఇవ్వగలిగేదీ బ్రిటన్ నిర్ధారణగా చెప్పలేకపోతున్నది. కాని ఈ విషయమును బహిరంగముగా ఒప్పుకొనుటలో కొన్నిచిక్కులున్నవి. స్టెర్లింగు ఋణపరిష్కారం విషయంలో అమెరికాతో సంప్రతించి వారి అభిప్రాయములకుకూడా ప్రాధాన్యమివ్వవలెనని వాషింగ్టన్ అధికారులు కొందరు వాదించుచున్నారు. మార్షల్ పథకం క్రింద చేయు సహాయమునూ స్టెర్లింగు ఋణపరిష్కారం ఆధారపడి ఉన్నదని బహిరంగంగా ఒప్పుకున్నచో, వాషింగ్టన్ అధికారుల వాదమును శిరసావహించవలసివచ్చును.

యూరోపీయ పునరుద్ధరణపథకం ఈ

(8-వ పేజీ చూడుడు)

సంస్థానసేనల భవిష్యత్తు

ఢిల్లీలో సంస్థానశాఖతో రాజప్రముఖుల ఉపప్రముఖుల చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 10: సంస్థానాల యూనియన్ల తాలూకు రాజప్రముఖ, ఉపరాజ ప్రముఖులు ప్రధాన సంస్థానాల పాలకులు, జూన్ 7, 8 తేదీలలో భారత ప్రభుత్వ సంస్థాన శాఖాధికారులతో సమావేశమై భారతయూనియన్‌కు సంస్థానాలకు సంబంధించిన ఉమ్మడి విషయములపై చర్చజరిపిరి.

ఇతర విషయములతోపాటు సంస్థాన సైన్యాల భవిష్యత్తు విషయంగూడా ఈ సమావేశములో చర్చకు వచ్చినట్లు తెలియుచున్నది. సంస్థానసైన్యములు యెవరి అదుపులో ఉండవలెను. వాటికయ్యే ఖర్చు ఎవరు భరించవలెను అను రెండుసమస్యలపై చర్చ కేంద్రీకరింపబడినది.

సంస్థానములు యిప్పుడున్నంత సైన్యమును ఉంచుకోవచ్చునని యీ సైన్యము సంస్థానప్రభుత్వం అదుపులోనే ఉండవలెనని అయితే ఈ సేనలను తనిఖీచేసే అధికారము, భారతప్రభుత్వ రక్షణశాఖ వారికి ఉండవలెనని భారతప్రభుత్వ అభిప్రాయమై ఉన్నట్లు తెలియుచున్నది.

ఇక సంస్థాన సైన్యములకయ్యే ఖర్చును, యిప్పటిమాదిరే, సంస్థాన ప్రభుత్వములే భరించవలెనని భారత ప్రభుత్వం అనుచున్నది. సంస్థాన సైన్యములు భారత సైన్యముతో కలిసి పనిచేయవలెనని సంస్థాన సైనికోద్యోగులకు భారత సైనిక చట్టం వర్తించవలెనని యూనియన్ ప్రభుత్వం సూచించినట్లు నమ్మకంగా తెలియుచున్నది. ఈ సూచనలకు చాలా సంస్థానములు అంగీకరించినట.

సమావేశములో సంస్థాన సైన్యముల భవిష్యత్తు విషయమై యిదమిత్థమైన నిర్ణయమేమీ జరగలేదు. (యు. ప్రె.)

యుద్ధప్రచారంచేస్తున్నందుకు హాలెండ్ అమెరికాలకు రష్యా అధిక్షేపణ

పత్రికలు ప్రకటించిన వ్యాసాల ఉదాహరణ

లండన్, జూన్ 10: అమెరికన్ డచ్చి పత్రికలు సాగించుచున్న "యుద్ధ ప్రచారమును," అని ప్రచురించుచున్న "ద్వేషపూరితమైన వ్యాసములను" నిరసించుచూ, రష్యా అమెరికా, డచ్చి ప్రభుత్వములకు అధిక్షేపణ లేఖలను అందజేసెనని మాస్కో రేడియో నేడు ప్రకటించెను.

యుద్ధ ప్రచారమును గర్హించుచూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో గడ కావించిన ఒక తీర్మానమును ఆధారముగా తీసుకొని రష్యా ఈ అధిక్షేపణలను అందజేసినదట. నిన్నరాత్రి 12 గంటలు దాటిన తొద్దిసేపటికి రష్యా రాయబారి కార్యాలయముద్వారా అధిక్షేపణ పత్రము అమెరికా విదేశాంగశాఖకు అందజేయబడెనని వాషింగ్టన్‌లో ఉన్న రాయిటర్ విలేఖరి వర్తమానమంపెను. సాయంత్రం ఉన్నతాధికారులు ఇళ్లకు వెళ్ళిపోయినతరువాత వచ్చే డాక్యుమెంట్లు ఏవి మరునాడు ప్రొద్దుటికిగాని తెరుచుట చేయబడవని విదేశాంగశాఖ ఉద్యోగులు తెలిపిరి.

రష్యా అధిక్షేపణ పత్రము పంపెనన్న వార్త వాషింగ్టన్‌లో ఎవ్వరికీ ఆశ్చర్యం కలిగించలేదు.

ఏదో ఒక సాకుచూపి పత్రికలయూ రేడియో సంస్థలయూ స్వాతంత్ర్యముమీద ప్రభుత్వముచేత పీడింపబడినన్ని నిర్బంధములు విధింపజేసి, తమమీద అమెరికాలో ఏ విధమైన ప్రతికూలాభిప్రాయ ప్రకటనకు అవకాశం లేకుండా చేసుకొనవలెనని రష్యన్లు వాంఛించుచున్నట్లుగా దీనివలన విస్పష్టమగుచున్నదని అమెరికన్ అధికారులు అభిప్రాయపడుచున్నారు.

మరో సంగ్రామం రావలెనని కోరుకుంటూ అమెరికన్ పత్రికలు అన్నీ అడ్డులేకుండా దుష్ప్రచారం సాగించుచున్నవని రష్యా తన అధిక్షేపణ లేఖలో ఉద్ఘాటించినదట. ఈ ఆరోపణకు 'ప్రబలమైన నిదర్శనము'గా, మే 16 వ తేదీన "న్యూస్‌వీక్" అనే ఒక స్వతంత్రపత్రికలో పడిన ఒకవ్యాసమును రష్యా ఉదాహరించెను. అమెరికా ప్రత్యేక విమానదళమునకు నాయకుడైన జనరల్ జార్జి చర్చిల్ కన్నేచేసిన ఒక ఉపన్యాసమును ఆధారముగా తీసుకొని ఈ వ్యాసము రచించబడినదట. ఈ వ్యాసములో రష్యామీద అసత్యమైన నిందలనేకం ఆరోపింపబడినవనీ, అమెరికామీద దండయాత్రకై రష్యా సన్నాహములు చేయుచున్నట్లుగా వ్యాసకర్త కల్పించెననీ, అధిక్షేపణపత్రములో రష్యా తెలియజేసినది.

హాలెండుకుపంపిన అధిక్షేపణ పత్రములో అక్కడ పొసుచున్న "యుద్ధోన్మాదమునకు" నిదర్శనముగా ఏప్రిల్ 13 న "హెట్ వ్రిజ్‌కోక్" అను సోషలిస్టుపత్రిక ప్రచురించిన ఒకవ్యాసమును రష్యా ఉదాహరించెను.

సోవియట్ పారిశ్రామిక కేంద్రములపై అమెరికా అటంబాంబులు వేయవలెనని రచయిత ప్రలాపించెననీ. ఈ వ్యాసము ద్వేష జనకముగాను కలహకారకముగాను ఉన్నదనీ రష్యా అధిక్షేపించెను. అధిక్షేపణ పత్రముల ప్రతులు ఐక్యరాజ్యసమితి కార్యదర్శియైన ట్రిగ్వీలైకికూడా అందజేయబడినవని మాస్కో రేడియో ప్రకటించెను.

గంటల పంచాంగం

నర్వధారి సం॥ జ్యేష్ఠ శు॥ షష్ఠి
1948 సం॥ జూన్ 12 శనివారం
శు॥ షష్ఠి రా 2.33 ఆర్రోప 8 52 వర్జ్యం రా 7-58 ● 9-27 వ.

శు॥ సప్తమి జూన్ 13 ఆదివారం
ఆ॥ సప్తమి రా 12-13 మఘ ఉ 7-5 పూర్వా తె 5-34 వర్జ్యం ప 2-35 ల 4-5 వ.

ఆంధ్రపత్రిక
నర్వధారి సం॥ జ్యేష్ఠ శు॥ షష్ఠి
శనివారం

ఇండొనీసియాలో డచ్ విధానము

"యుద్ధానికి పూర్వము ఉండినటువంటి నెదర్లాండ్స్, ఈస్టు ఇండీసు తిరిగి ఎన్నటికి ఏర్పడదు. ఆ విషయము ఇతఃపూర్వమే గుర్తింపబడినది" అని లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ డాక్టర్ వాన్‌మూక్ ప్రకటించి రెండు సంవత్సరములైనవి. స్వపరిపాలిత ఇండొనీసియా నిర్మాణమునకు సోపానము వేయుటే హాలెండ్ విధ్యుక్తధర్మమని కూడా వారు సందర్భమున స్పష్టము చేసిరి. కాని జపానుయుద్ధము పరిసమాప్తమై ఇండొనీసియాలో తిరిగి తమ సేనలను ఉంచుటకు మిత్రరాజ్యములు సౌకర్యముచేసిననాటి నుండియు డచ్ సామ్రాజ్యవాదులు ఈ ప్రాంతపు తమ వలసల ఆకృతినిమాత్రము మార్చి తమ ఆధిపత్యమును స్థిరపరుచుకొనుటకే ప్రయత్నించుచుండిరి. బ్రిటన్, అమెరికాలు వీరి ప్రయత్నములు ఫలించుటకు అవసరమైన సహాయ సహకారములను చేయుచుండెను. ప్రస్తుతము ఉదకమండలమునందు జరుగుచున్న ఆసియాదూరప్రాచ్య ఆర్థిక సభయందుకూడ బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు దేశములు డచ్ సామ్రాజ్య వాదమునే బలపరచిరి.

ఇప్పటికి దాదాపు మూడు సంవత్సరములుగ డచ్-ఇండొనీసియా వివాదము సాగుచుండెను. ఎన్నో ఒప్పందములు ఉభయులకు జరిగెను. కాని ఆ ఒడంబడికల నెవ్వరు గౌరవించుట లేదని డచ్ వారు ఇండొనీసియను రిపబ్లిక్‌ను, ఇండొనీసియను రిపబ్లిక్ డచ్‌వారిని నిందించుచుండుట మాత్రము కన్పించుచున్నది. మొన్నటిదినము భద్రతామండలిలో ఇండొనీసియను రిపబ్లికు ప్రతినిధి చేసిన ఫిర్యాదును నిష్పాక్షికముగ పరిశీలించిన డచ్‌వారు ఈ ఒప్పందముల నన్నిటిని తమ ప్రాబల్యమును వృద్ధిచేసుకొనుటకును, రిపబ్లికురు విచ్ఛిన్నము చేయుటకును ఉపయోగించుకొనుచున్నట్లు స్పష్టమగుచున్నది.

1946 వ సంవత్సరము నవంబరు 15 వ తేదీన డచ్ కమీషనుజనరల్‌కును, ఇండొనీసియారిపబ్లిక్ ప్రతినిధి వర్గమునకును జరిగిన ఒడంబడికలో డచ్ ప్రభుత్వము జావా, మదురు, సుమత్రాలపై రిపబ్లిక్ అధికారమును గుర్తించియుండెను. కాని డచ్ అధికారులు, రిపబ్లికన్‌లు ఎంతగా కోరియుండినను, ఈ ఒడంబడికను అమలు జరుపక కాలహరణము చేయుచు, అంతవరకు సాగించిన సైనికచర్యలకుబదులు, ఆర్థిక దిగ్బంధనమును ప్రయోగించి రిపబ్లికును లొంగదీయుటకు ప్రయత్నించుచువచ్చిరి. మొన్నటి భద్రతామండలి సమావేశమున రిపబ్లికన్ ప్రతినిధి, డచ్‌వారు సాగించుచున్న ఈ ఆర్థిక దిగ్బంధనమువలన తమ అధీనమునున్న ఇండొనీసియా ప్రాంతముల ప్రజ లెట్టి ఇబ్బందుల నెదుర్కొనవలసి వచ్చెనో వివరించిరి. డచ్ ప్రతినిధి భద్రతా మండలి ఈ ఫిర్యాదును చర్చించుటవలన ప్రస్తుతము ఇండొనీసియాలో జరుగుచున్న రాజీ సంప్రతింపులకు ప్రతిబంధకము లేర్పడగలవని వాదించెను.

భద్రతామండలి నియమించిన సమాధానసంఘము ఈ సమస్యా పరిష్కారమునకు ఉపక్రమించి దాదాపు సంవత్సరము కావచ్చుచున్నది. ఇంతవరకు ఎన్నతగిన ఫలితములు వేటిని సాధింపలేక పోయెను. డచ్ ధోరణిగాని, తత్వముగాని ఏమాత్రము మార్పు చెందలేదు. వాస్తవమునకు ఇండొనీసియాలో డచ్‌వారి చర్యలు ప్రపంచశాంతికి భంగము కల్గించునవిగ నున్నట్లు భద్రతామండలి ప్రచ్ఛన్నముగ అంగీకరించినది. కనుకనె సమాధాన సంఘమును ఈ సమస్యా పరిష్కారమునకు నియోజించినది. అంతకుమించి భద్రతామండలి ఎట్టిచర్యను తీసుకొనకుండెను. కనుకనె డచ్ సామ్రాజ్యవాదులు నిరాటంకముగ తమకు వలసినవిధానమును అనుసరింప కలుగుచుండిరి.

ఇండొనీసియను రిపబ్లిక్‌ను ఆసియారాజ్యములన్నియు, ఆరబ్ రాజ్యములన్నియు గుర్తించినవి. ఇటీవల సోవియట్ రష్యా ఇండొనీసియను రిపబ్లిక్‌తో రాజకీయ సంబంధముల నేర్పాటు చేసుకొనుటకుకూడ సమ్మతించెను. ఇట్టి పరిస్థితులలో ఇండొనీసియా నింకను తమ వలసదేశముగనె డచ్‌వారు పరిగణింపదలచుట విపరీతముగనున్నది. ఆసియాయందు ఏప్రాంతమునైనను తమ యాధిపత్యమును నిలుపుకొనుటకు పాశ్చాత్యదేశములు ప్రయత్నించిన ఆసియా రాజ్యములన్నియు అట్టి ప్రయత్నముల ప్రతిఘటించుట జరుగగలదు. భారత ప్రధానామాత్యుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ విషయమును అనేక పర్యాయములు స్పష్టము చేసియుండెను. ఇండొనీసియా సభ్యత్వముపై ఉదకమండల సమావేశమునందు ఆసియా రాజ్యములన్నియు ఒకే విధముగ వ్యవహరించుట శుభసూచకము. చైనా, సయాం తాటస్థ్యమునకు ఆ దేశముల ప్రత్యేకస్థితి కారణమైయుండవచ్చును. ఏమైనప్పటికిని ఆసియా రాజ్యముల సమ్మేళనోద్యమము ఫలించిన ప్రస్తుతము ఎటు నిర్ణయించుకొనలేని దేశములు కూడ అట్టి సమ్మేళనము నందు చేరకతప్పదు. అట్టి సమ్మేళనమునకు డచ్, ఫ్రాన్సు సామ్రాజ్య విధానములు విఘాతములు కల్పింపజాలకపోవుటే గాక సత్వరస్థాపనకు దోహదము చేయగలవు.

కాశ్మీర్ ఉపసంఘం

జెనీవాకు కొలంబియా ప్రతినిధి ప్రయాణం

లండను, జూన్ 10: భద్రతామండలి కాశ్మీర్ ఉపసంఘములో సభ్యుడుగా నియోగింపబడిన కొలంబియా ప్రతినిధి సీనర్ డాక్టర్ ఆస్కార్ అగుయిలో, ఉపసంఘ సమావేశమునకు హాజరయ్యే నిమిత్తం వచ్చేవారాం లండన్ నుంచి జెనీవాకు బయలుదేరుచున్నారు. ఈయన ప్రస్తుతం లండనులోని కొలంబియా రాయబార వర్గమునకు సలహాదారుడుగా నున్నాడు.

లండనులో అధినివేశ ప్రధానుల సమావేశం

నెహ్రూ ప్రయాణావకాశం

లండన్, జూన్ 10: "అక్టోబరు నెలలో జరుగబోయే కామన్వెల్తు అధినివేశ ప్రధానుల సమావేశపు తొలిసన్నాహాలనుగురించి త్వరలోనే ఒక ప్రకటన వెలువడుతుంది" అని బ్రిటిష్ కామన్వెల్తు సంబంధాల మంత్రి నోయెల్-బేకర్ ఈ వేళ కామన్సు సభలో ప్రకటించాడు. ఈమధ్య యూరపు పశ్చిమరాజ్యాలు అయిదూ (బ్రిటన్, ఫ్రాన్సు, హాలెండ్, బెల్జియం, లక్సెంబర్గ్) కలిసిచేసుకున్న ఒడంబడికపై ఈసమావేశం చర్చించాలని బ్రిటిష్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

ఇండియా ప్రధాని పండిత నెహ్రూ జులైలో ఇక్కడికివస్తే బాగుంటుందనీ, ఇండియా బ్రిటనుల మధ్య అనేక విషయాలను చర్చించవలసి ఉన్నదనీ బ్రిటిష్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. కాని జులైలోనూ, మళ్ళీ అక్టోబరు సమావేశానికి, లండను రాకటానికి పండిత నెహ్రూకు అవకాశం ఉండదని తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్ ఇండియా, పాకిస్థాన్, సింహళ ప్రధానుల సరసన తాను కూర్చోనని అన్నట్లు పత్రికలలో ప్రకటించబడినది. ఈ విషయమై అధికారరీత్యా ఏమీ తెలియరాలేదు.

యు. ప్రె.

నెహ్రూ అమెరికాప్రయాణం?

వాషింగ్టన్, జూన్ 10: పండిత నెహ్రూ అక్టోబర్‌లో లండన్ రావచ్చునన్నవార్త అమెరికాప్రభుత్వ, రాజకీయ వర్గాలలో కుతూహలాన్ని కలిగించినది. లండన్ వచ్చినప్పుడు ఆయన అమెరికా రావచ్చునని అభిప్రాయం ఒకటి వ్యాపిస్తున్నది. తమదేశానికి రావలసినదని పండిత నెహ్రూకు ఇప్పుడు ప్రత్యేకంగా ఆహ్వానమేమీ లేకపోయినప్పటికి, ఇండియాలో అమెరికారాయబారి గ్రేడీ, ఎప్పుడు వీలయితే అప్పుడే అమెరికా రావలసినదని పండితనెహ్రూను ఆహ్వానించి ఉన్నాడు.

పండిత నెహ్రూ ఇక్కడికి రావటం తటస్థిస్తే ఆయన పరిభయంచేసుకొనటానికి అమెరికా ప్రభుత్వవర్గాలు కుతూహలపడుతున్నారు. ఆసియాలోని అంతర్జాతీయవాదులలో ఆయన అగ్రగణ్యుడని వారు భావిస్తున్నారు. ఇండియా, అమెరికాలను సన్నిహితపరచటంలో ఆయన రాక చాల ఉపకరిస్తుందని రాజకీయవర్గాలు, వాణిజ్య వర్గాలు అభిప్రాయపడుతున్నారు. ఇండియా, అమెరికాలకు పరస్పరం ప్రబలిన అపోహలవలన ఆ రెండుదేశాలూ సానాటికి దూరమవుతున్నవని, వారు అంటున్నారు. భారతీయులు అమెరికన్ వ్యాపారస్థులపట్ల అనవసర అనుమానాలు పెట్టుకున్నారనీ, అమెరికన్లు ఇతరదేశాల్లో పెట్టుబడి పెట్టటం ఆ దేశాలను దోచుకొనటానికేనని భారతీయులు భావిస్తూ, విదేశ పెట్టుబడిదారులపై తాము నిర్బంధాలను విధిస్తామని భయపడటం పొరపాటని అంటున్నారనీ, వారు అభిప్రాయపడుతున్నారు. ఇండియా సోషలిస్టు వైఖరిని ప్రదర్శిస్తున్నది కనుక అక్కడ పెట్టుబడి పెట్టకూడదని కొందరు అమెరికన్ వ్యాపారస్తులు చేసుకున్న నిర్ణయాన్ని వీరు నిరసిస్తున్నారు. పండితనెహ్రూ అమెరికాకు వస్తే ఇటువంటి అపోహలు చాలవరకు తొలగిపోగలవని వీరు ఆశిస్తున్నారు.

'ప్రపంచ ప్రభుత్వం' విషయమై పండితనెహ్రూ అభిప్రాయాలు ఇక్కడ చాలమందిని ఆకర్షించినవి. ఈ విషయమై పండితనెహ్రూ ఈ మధ్యచేసిన రేడియో ప్రసంగం అమెరికన్లకు నెహ్రూ ఆశయాలను కొంతవరకు వ్యక్తం చేసినది. ఆ ఆశయాలను పండితనెహ్రూ అమెరికాకాచ్చి సమగ్రంగా వివరించగలడని విద్యార్థులు, ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు. ఐక్యరాజ్యసమితి తన కర్తవ్య నిర్వహణలో క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటున్న ఈ పరిస్థితులలో పండితనెహ్రూ 'ప్రపంచ ప్రభుత్వ స్వరూపా'ను గురించి మాట్లాడటం చాలా అవసరమని వీరు భావిస్తున్నారు.

(ఎ. యు. పి.)

సేనానాయకే సమ్మతి

కొలంబో, జూన్ 11: శరదృతువులో జరుగనున్న అధినివేశ ప్రధానమంత్రుల సమావేశంలో పాల్గొనడానికి సింహళద్వీప ప్రధాని సేనానాయకే తాత్కాలికసమతిని తెలియజేశారని తెలుస్తున్నది.

ఇండియాకు డీవెలరా ప్రయాణం

డిల్లీ, జూన్ 11: ఐర్లండు మాజీ ప్రధాని ఈమన్ డీవెలరా ఈరోజు డాబ్లిన్ నగరంనుంచి ఇండియాకు విమానంలో ప్రయాణమైనారు. ఇతడు ఇండియా ప్రభుత్వ అతిథిగా రెండువారాలుపాటువుంటాడు. వచ్చేనెలమధ్యనాటికి కరాచీ చేరగలడు.

లియాకత్ అలీకి నెహ్రూ సమాధానం

(1-వ పేజీ తరువాయి)

భేదం చాలా విచిత్రంగా కన్పించుచున్నది. భారతసరుకు, తాము ఆక్రమించుకొన్న ప్రాంతములలో, ఆరక్షితులైన అసహాయులైన, వృద్ధ స్త్రీ పురుషులను, పసిపిల్లలను, నానాహింసపెట్టి వారిపై అత్యాచారములు సాగించుచున్నవని, పాకిస్థాన్ ప్రధాని పూర్వ ఆరోపణలను పునరుద్ఘాటించెను. ఈ నిరాధారమైన ఆరోపణలను నేను నిశితముగా ఖండించెదను. లవలేశమైనా సత్యములేకుండా, పదేపదే యిటువంటి ఆరోపణలను చేయుటలో పాకిస్థాన్ ఉద్దేశ్యం, తన ప్రోత్సాహంతోను, సహాయంతోను, కాశ్మీర్‌లో దుండగులు తమ ఆక్రమణక్రింద నున్న భూభాగములలో, జాతిమత వివక్షతలేకుండా ప్రజలపై సాగించు అమానుషకృత్యములను కప్పిపుచ్చి ప్రపంచదృష్టిని వాటిపై ప్రసరించకుండా చేయుటే. మానవజాతిపైచేసిన ఈ ఘోర కృత్యములను మరచిపోవుచు తరముగాదు. దుండగుల ఘోరవైశాచిక కృత్యములకు, బారముల, ఫింభార్, మిరాపూర్, రాజౌరి కొన్ని నిదర్శనములుమాత్రమే. ఇవి దుండగుల పైశాచికత్వమును సర్వదా ప్రపంచమునకు చాటుచునే యుండును.

భారతసైన్యములు పాకిస్థాన్ పరిహద్దులను ఉల్లంఘించుచున్నవని పాకిస్థాన్ పరిహద్దులలోని గ్రామములపై భారతవైమానికులు బాంబులు వేయుచున్నారని లియాఖత్ అలీ ఫిర్యాదు చేయుచున్నాడు. పాకిస్థాన్ పరిహద్దులను భారత సైన్యములు ఉల్లంఘించినవంటూ, పాకిస్థాన్ పంపిన ప్రతిఫిర్యాదును, బహుజాగ్రత్తగా దర్యాప్తు చేయడమైనది. ఈ ఫిర్యాదులలో చాలా భాగము నిరాధారమైనవిగా తేలినవి. దుండగులను మన సైన్యములు సంస్థాన భూభాగమునుండి తరిమివేయగనే, వారు తరచు పాకిస్థాన్ భూభాగములోకి పారిపోవుచుండుట అందరూ యెఱిగిన విషయమే. పాకిస్థాన్ పరిహద్దుల వగకే దుండగులను మనసైన్యములు తరిమివేయును. పరిహద్దులవరకు దుండగులను తరిమివేయగల హక్కు మన సైన్యములకున్నది. యథార్థమునకు అది వారి విధ్యుక్తము. ఇక భారత వైమానికులు బాంబులు వేయుచున్నారని పాకిస్థాన్ చేసిన ఫిర్యాదులను గూడా విచారించితిమి. ముఖ్యముగా, పాకిస్థాన్ ప్రధాని పేర్కొనిన ఘోరీ హబిబుల్లా బాంబింగ్ విషయమై రెండుపర్యాయములు దర్యాప్తు చేయించడంజరిగింది. ఆ బాంబింగ్ సంఘటనయథార్థమైనదేనని తేలగనే, భారతప్రభుత్వం, పాకిస్థాన్ ప్రభుత్వమునకు తన సంతాపమును తెలియజేసెను. శత్రుస్థావరము నిర్దుష్టముగా తెలియని కారణమున, తటస్థరాజ్యములు గూడా యుద్ధములో ఒక్కొప్పుడు నష్టపడుట అనివార్యమను సంగతి, రెండు ప్రపంచ యుద్ధములలో స్పష్టపడినది. అంతేగాని పాకిస్థాన్ భూభాగంపై బాంబులు వేయుటలో భారత ప్రభుత్వమునకు యెట్టి దురాక్రమణ వాంఛలేదు."

"ఎడుటి పక్షం యెంత రెచ్చగొట్టినను, అసాధారణమైన ఓర్మినే పాకిస్థాన్ ప్రదర్శించెనని లియాఖత్ అనెను. కడచిన అక్టోబర్ మాసంలో కాశ్మీర్‌లోయపై తమ ప్రేరేపణపై దుండగులు దండయాత్ర ప్రారంభించిన దాదిగా, దుండగులకు సర్వవిధాలా సహాయపడుచూ, భారతదేశమును నిరంతరం తాము రెచ్చగొట్టుచున్న సంగతిని పాకిస్థాన్ ప్రధాని బహు యుక్తియుక్తంగా విస్మరించెను. ఇటీవలగా, పాకిస్థాన్ దళములు, యుద్ధరంగములో భారత సైన్యములను ఎదిరించి పోరాడుచున్నవి. కాబట్టి యీ పరిస్థితిల్లో, భారతదేశంతో, సాంతియతమైన స్నేహపూర్వకమైన సంబంధముల నెలకొల్పుకొనుటకు పాకిస్థాన్ ఆతురపడుచున్నదని గాని, ఢిల్లీ, కాశ్మీర్‌లో భారత ప్రభుత్వచర్య పాకిస్థాన్ భద్రతకు తీరని ముప్పు తెచ్చిపెట్టుననిగాని, జమ్మూ కాశ్మీర్ ముస్లింలను హత్యచేయుట జరుగుచున్నదని లియాఖత్ అలీఖాన్ అనుట, వక్రార్థప్రసంగమే. సంస్థానంలోని ముస్లింలను హత్యచేయుటకుగాని నాశనం చేయుటకుగాని భారతసైన్యములు అక్కడలేవు. పాకిస్థాన్ నిశ్శంకలంచేసి పంపిన హంతకులకు బలిగాకుండా సంస్థాన ముస్లింలను రక్షించుటకే భారత సైన్యములు కాశ్మీర్‌లో ఉన్నవి.

జమ్మూ కాశ్మీర్ సంస్థానములోని అభ్యుదయకాముక శక్తుల అభిమానము చూరగొని సంపత్సమృద్ధుల తిరుబడిగా సుప్రసిద్ధనాయకుడని అనిపించుకొని, ముస్లిం, నాయకత్వమున సంపూర్ణ ప్రజా ప్రాతినిధ్యముకల్గిన తాత్కాలిక ప్రభుత్వము నెలకొల్పబడెను. ఈ తాత్కాలిక ప్రభుత్వంలో యెక్కువమందిముస్లింలే. ఇకయానియన్‌లో సంస్థానం చేరికవిషయం, జనవాక్య నిర్ధారణ ద్వారానే తేలవలసిన భారతప్రభుత్వం సృష్టీకరించెను.

బాహాటంగా యుద్ధము ప్రకటించుటమినహా పాకిస్థాన్ కాశ్మీర్‌లో చేతనైనంతా చేసెను. సంస్థానంపై దాడి సాగించే దుండగులకేగాక, సంస్థానంలోని తిరుగుబాటువార్లకు గూడా సర్వ విధాలా సాయపడెను. పాకిస్థాన్ యింతే చేయుచున్నప్పటికీ, శాంతి నాకాంక్షించి భారతదేశం అసాధ్యమైన ఓర్మి ప్రదర్శించింది. పొరుగు రాజ్యమైన పాకిస్థాన్‌తో మైత్రీపూర్వకంగా జీవించవలసినేయిప్పటికీ భారత ప్రభుత్వ ఆశయము. కాని నిన్న పాకిస్థాన్ ప్రధాని లియాఖత్ అలీచేసిన ప్రకటనవంటి ప్రకటనలు యీ ఆశయసిద్ధికి దోహద మివ్వవు" అని ప్రధాని నెహ్రూ తన ప్రకటనలో పేర్కొనెను.

నిజాంతో యుద్ధంవస్తే

భారతప్రభుత్వాన్ని బలపరుస్తామని సోషలిస్టుల హామీ

పూనా, జూన్ 10: నిజాంతో యుద్ధం సంభవించే యెడల, సోషలిస్టుపార్టీ భారతప్రభుత్వంతో సంపూర్ణంగా సహకరించి పనిచేస్తుంది. అని సోషలిస్టుపార్టీ నాయకుడు అచ్యుత పట్వర్ధన్ యిక్కడ బహిరంగ సభలో మాట్లాడుకూ అన్నాడు.

నైజాంతో యుద్ధాతథ్యపు ఒడంబడిక చేసుకొంటే భారతదేశ సుస్థిరతకు ఎలాంటి ప్రమాదాలున్నదీ సోషలిస్టులు చక్కగా చూపారు. అయినా హైదరాబాద్ స్వాతంత్ర్య కాముక ప్రజల దురదృష్టవశాత్తు, భారతప్రభుత్వం నైజాంతో యుద్ధాతథ్యపు ఒడంబడిక చేసుకొన్నది.

ఈ నాడు హైదరాబాద్‌లో యీ పరిస్థితి యేర్పడడానికి కారణం బ్రిటిషు సామ్రాజ్యవాదులు, పాకిస్థాన్" అని పట్వర్ధన్ అన్నాడు. హైదరాబాద్ ప్రజా స్వాతంత్ర్య సమరాన్ని బలపర్చవలసిందని, హైదరాబాద్ నిధికి విశేషంగా విరాళివ్వమని, పట్వర్ధన్ విజ్ఞప్తి చేశాడు: మహారాష్ట్ర సోషలిస్టుపార్టి యేర్పాటు చేసిన 'హైదరాబాద్ వారము'నకు సంబంధించి యీ సభ జరిగెను.

భారత ముస్లింలకు సవాల్

హైదరాబాద్ ప్రజల దాస్యవిమోచన కృషిలో పండిట్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారలకు భారత ముస్లింలు అండగా నిలువవలెనని, ఎ. ఐ. సి. సి. సభ్యుడు అన్సార్ హార్వానీ విజ్ఞప్తిచేశాడు.

రజ్వీ ఉన్మత్త ప్రలాపాలను ప్రస్తావించి అన్సార్ యిలా అన్నాడు.

"ఢిల్లీలో లాల్‌ఖిల్లాపై ఆసఫ్‌జాహీ జెండా ప్రతిష్ఠిస్తానని, భారత యూనియనులో 4½ కోట్ల ముస్లింలకు దాస్యవిమోచన కల్పిస్తానని రజ్వీ ప్రేలడం, భారత జాతీయ గౌరవాన్ని న్యూనతపరచడమే గాదు భారత ముస్లింలకు ఒక సవాలు గూడా. క్వాయిదే ఆజాం ఫాసిస్టుయెత్తుల ఫలితాలను భారత ముస్లిములు కళ్లారా చూచారు. హైదరాబాదులో ఉద్భవించిన యీ చిన్న హిట్లర్లు, భారత ముస్లింలను లోబర్చుకోలేరు.

బళ్లారిజిల్లా ఆంధ్ర సమితి సమావేశం

బళ్ళారి, జూన్ 10: భాషాపరాష్ట్రములు ఏర్పడే పక్షమున తుంగభద్ర ప్రాజెక్టు ప్రదేశమును, హంపి పట్టణమును, బళ్ళారి, సిరిగుప్ప, ఆదోని, ఆలూరు, రాయదుర్గం తాలుకాలను ఆంధ్రరాష్ట్రములో చేర్చవలెనని మొన్న యిక్కడ జరిగిన బళ్ళారిజిల్లా ఆంధ్ర సమితి ప్రథమ సమావేశంలో తీర్మానించబడెను. ఈ సమావేశమునకు రాయలసీమ మహాసభ సభ్యులు మృత్యుంజయశాస్త్రి, లింగారెడ్డి గార్లు హాజరైరి. కర్నాటక మహాసభను ఆంధ్ర ప్రాంతములోనున్న ఎమ్మిగనూరులో జరుపరాదని నిరసించుచు వేరొక తీర్మానము చేసిరి. ఈ సమితి కొరకు నిధిని వసూలు చేయుటకుగాను ముండ్లూరి గంగప్ప, ఆగ్రశ్రేష్ఠులుగాను, టి. జి. సత్యనారాయణ చెట్టి, ఎస్. రాజగోపాల చెట్టి కార్యదర్శులుగాను ఒక ఉపసంఘము నియమించబడెను.

బళ్లారిలో భాషా వివాదం

ఆంధ్ర, కన్నడ ద్విభాషాయుతమగు బళ్ళారి జిల్లాలో భాషాప్రయుక్తరాష్ట్ర ఆందోళన ప్రబలమైనకొద్దీ తిరిగి భాషా వివాదములు చెలరేగుచున్నవి. ఉత్తర తాలూకాల కర్ణాటకైక్యీకరణ సంఘమను పేరుతో ఎమ్మిగనూరులో యీనెల 12 న ఒక సభజరుగునని కన్నడులు ప్రకటించిరి. ఈ నిర్వాహకులు తెలుగు కన్నడ భాషలలో కరపత్రములను పంచుచున్నారు. ఈ కరపత్రములలో బళ్ళారిజిల్లా ఆంధ్రయం కర్నాటకమునకే చెందవలెనని కారణములు చెప్పబడెను. ఈ వాదమును ఖండించుచు, ఆంధ్రసంఘము వారు తెలుగులో మరియొక కరపత్రమును ప్రకటించియున్నారు. ఈ కరపత్రములలో, బళ్ళారి జిల్లా ఆంధ్ర రాష్ట్రములో చేరినచో కలుగు లాభములు విశదీకరింపబడెను. తెలుగు వారికి, కన్నడులకు మధ్య వైషమ్యములు పెరుగుటకు ఎమ్మిగనూరులో జరుగనున్న కర్నాటక మహాసభ మూలమగునని ఆంధ్రులు అభిప్రాయపడుచున్నారు.

(స్వ. వి.)

ఫ్రెంచి ఇండియా భవిష్యత్తు

చంద్రనగర్ పాలకవర్గ అధ్యక్షుని హర్షం

చంద్రనగరము, జూన్ 10: ఫ్రెంచి ఇండియా భవిష్యత్తును నిర్ణయించే హక్కును ప్రజలకే వదలివేయుచున్నామని ఫ్రెంచి వలసరాజ్య శాఖామంత్రి పాల్ కోస్టి ఫ్లోరెట్ చేసిన ప్రకటనకు చంద్రనగర్ పాలక సంఘాధ్యక్షుడు హరి హర నాథ సేఠ్ తన సంతోషమును వెలిబుచ్చెను.

జనవాక్య నిర్ధారణవలన నిర్ణయింపబడవలసినది ఏమని అడుగగా, "ఫ్రెంచి యూనియన్ నుండి విడిపోయి ఇండియన్ యూనియన్‌లో చేరుటా? లేక ఫ్రాన్సుతో చారిత్రాత్మక, సాంస్కృతిక సంబంధములు మాత్రముకలిగి ఫ్రెంచి ఇండియా సర్వస్వతంత్రమగుటా? అనునదే ప్లెబిసైట్‌వలన తేలవలసిన ప్రశ్నయని సేఠ్ అన్నాడు.

చంద్రనగర్ ప్రజలంతా ఫ్రెంచి ఆధిపత్యంనుండి విడిపోవలెనని ఆశించుచున్నట్లే నేననుకొంటాను. అని కూడా సేఠ్ అన్నాడు.

జూన్ 20 తేదీన జరుగవలెనని నిర్ణయింపబడిన మునిసిపల్ కౌన్సిల్, పాలక సంఘముల రద్దుకలు పూర్తికాగానే జనవాక్యనిర్ధారణ తేదీ నిర్ణయింపబడునని, 48000 చంద్రనగర్ ప్రజలలో యిప్పటికి 18,000 మంది ఓటర్లు మాత్రమే తమ పేర్లు నిచ్చినారనీ ఓటర్ల సంఖ్య అధికముచేయుటకు తాము ప్రయత్నించెదమనీ సేఠ్ అన్నాడు.

సౌరాష్ట్రంలో భూకామందుల అరెస్టు

రాజకోట, జూన్ 10: సౌరాష్ట్ర ప్రభుత్వముచేసిన పంపిణీ ఏర్పాట్లప్రకారము భూకామందులు, (గిరాస్దారులు) తమ రైతులతో ధాన్యమువిషయమై సమాధానపడుటకు నిరాకరించుటచే 4 గురు గిరాస్దారులను రావ్‌కీగ్రామములో పోలీసులు గతరాత్రి అరెస్టుచేసిరి. తమకూ రైతులకూ సంబంధించిన తగాదాలో ప్రవేశించుటకు ప్రభుత్వమున కేమిహక్కున్నదని ప్రశ్నించుచున్న గిరాస్దారులు రాజకోటకు నడిచివెళ్ళి సౌరాష్ట్రప్రధానియు. ఎన్. ఢేబర్ భవనముఎదుట సత్యాగ్రహము చేయవలెనని ప్రయత్నించుచున్నారు.

ఇండియన్ అసోసియేటెడ్ ప్రెస్ పేరు

పలోన్ముఖ మవుతున్నదని లార్డు లేటన్

లండన్, జూన్ 10: భారత పత్రికా రాయబారవర్గ గౌరవార్థమై జరిగిన విందులో లండన్ న్యూస్ క్రానికిల్ డైరెక్టరు, రాయిటర్సు కంపెనీ డైరెక్టరు, న్యూస్ ప్రింట్ సప్లయికంపెనీ రేషనింగ్ కమిటీ అధ్యక్షుడునగు లార్డు లేటన్‌గారు పసంచుచు పత్రికల కాగితం భారత విషయమై ప్రస్తావించిరి. కాగితం ఉత్పత్తి భాగ్లు, సప్లయిదార్లు ఇండియావంటి దేశముల యెడల సహృద్భావము, సామరస్యతి చూపవలెననిరి.

ఇండియన్ అసోసియేటెడ్ ప్రెస్ భవిష్యత్తు విషయమై చర్చలు గావింప రాయబారవర్గమువారు ఇంగ్లండు వచ్చిరని లేటన్ గారు చెప్పుచు ఈ విషయము చాలా ముఖ్యమైనదని, ఒడంబడికకై కృషి ఫలోన్ముఖమగుచున్నదని చెప్పిరి. ఉభయులు ఏకాశయ పూర్తిముగా నుండుటయే ఈ ఆశకు కారణమనిరి. వార్తలను నిర్విరోధముగా అందజేయుట అవసరమని ఉభయులు తలుచుచున్నారు. భారతదేశములో వార్తలను సంగ్రహించుట, వానిని వివిధ పత్రికలకు అందజేయుట భారతీయుల చేతులలో నుండవలెనని ఇదివరకు మాదిరిగా వెలుపల సంస్థ చేతులలో నుండరాదని ఉభయులు అంగీకరించుచున్నారు. ఇప్పుడు తాము యిట్టిమార్పు విషయమై ఆలోచించుచున్నారని లార్డు లేటన్ చెప్పెను. వార్త సేకరణకు అంతర్జాతీయ సంస్థ స్థాపనము ముఖ్యమని రాయిటర్సు దీనికి ప్రాతిపదికగా నుండవలసిన తమలో చాలామంది గాఢముగా నమ్ముచున్నారనిరి.

పత్రికా ప్రచురణకు కాగితముమాత్రమే గాక వార్తలుగూడ అవసరమగుటచే నిష్పక్షపాతముగా, నిర్విరోధముగా అందవలె వార్తలు పంపుసంస్థ ముఖ్యమగుచున్నదని చెప్పిరి. ఇప్పుడు జరుగుచున్న రాయబారములో ఈ మరకులను సరిచేర్చుటకు కృషిజరుగుచున్నదనిరి. ఐరోపాఖండమును ఆసియాకు, ఆసియాఖండమును ఐరోపాకు స్వేచ్ఛగా ప్రసరింపజేయుట అత్యవసరమని అయనచెప్పుచు ఈ పని తాము సరిచేర్చగలిగినయెడల మానవాభివృద్ధికి తోడ్పడిన వారగుదురనిరి.

సర్ స్టాన్లీరీడ్ మున్నగు ప్రముఖులు భారత రాయబారవర్గసభ్యుల అయురారోగ్యైశ్వర్యములకోరుచు ఉపన్యసించిరి.

దూరప్రాచ్య ఆర్థికసంఘ తాత్కాలిక కేంద్రం

ఊటీ సభలో చర్చ

ఉదకమండలం, జూన్ 10: ఆసియా, దూరప్రాచ్య ఆర్థికసంఘమునకు తాత్కాలిక ప్రధాన కార్యాలయమునకై స్థలనిర్ణయమునుచేయు నిమిత్తం నేటి సమావేశములో చర్చలు జరిగెను.

ఉదకమండలములో సంఘకార్యాలయమును స్థాపించుకొనుట ఇండియాకు ముఖ్యమనునీ, ఉదకమండలమేకాక కొన్ని భారతపట్టణములనుకూడ తాను సూచింపగలననీ, కీర్తారామరెడ్డి (భారత ప్రతినిధుల తాత్కాలిక నాయకుడు) సభలో ప్రకటించెను. తాత్కాలిక ప్రధాన కార్యాలయము ఎక్కడ స్థాపింపబడినను, శాశ్వత కార్యాలయము మాత్రము ఇండియాలో ఉండవలెనని గూడ రెడిగారు ఉద్ఘాటించెను.

ఫిలిప్పీన్సు చాల ప్రముఖకేంద్రమగనుక ఫిలిప్పీన్సులోనే స్థాపింపవలెనని ఫిలిప్పీన్సుప్రతినిధీ, సింగపూరు రాకపోకల కేంద్రము గనుక అదియే అవ్యక్తప్రదేశమని మలేసియాప్రతినిధి వాదించిరి.

అక్టోబరులో బియ్యం రేషనింగు రద్దు?

ఉదకమండలం, జూన్ 10: మదరాసు రాష్ట్రంలోని 20 మునిసిపాలిటీలలో అక్టోబరు నెలవరకు బియ్యంరేషనింగు అమలులోఉండునని తెలియుచున్నది.

(గ్లోబ్)

చౌకీల రద్దు

ఆహారపదార్థాలు, కిరసనాయిలు మొదలగువాని రవాణా అక్రమంగా జరుగకుండా చూచుటకుగాను ప్రతి ఊరి పొలిమేరలోనూ ఉంచబడిన చౌకీలు ఇకనుంచిరద్దు కాగలవని తెలియుచున్నది.

వేరుసెనగకాయల రవాణాపై నిషేధం

చెన్నపురి, జూన్ 11: వేరుసెనగ కాయలనుగాని, పప్పునుగాని పూర్వానుమతి పొందనిదే ఎవరూ రాష్ట్రమునుంచి రవాణాచేయరాదని నిషేధించుచూ ప్రభుత్వం ఉత్తర్వుచేసింది.

స్టాన్లీ మెడికల్ కాలేజీలో ఆంధ్రులకు 72 స్థానాలు

స్టాన్లీ మెడికల్ కాలేజీలో స్థానాల సంఖ్యను 28 హెచ్చించి, మొత్తంల

ఇండియా - పాకిస్తాను ఒడంబడిక

ముఖ్యావసర సామగ్రుల పరస్పర సప్లయి

ఢిల్లీ, జూన్ 9: కొన్ని ముఖ్యావసరమైన సామగ్రులు పాకిస్తాను రాష్ట్రమును ఇండియా రాజ్యమును పరస్పరముగా సప్లయి చేసికొను నిమిత్తమై ఒక ఒడంబడిక వ్రాసికోబడెను. ఈ ఒడంబడిక మీద మే 26 తేదీని కరాచీలో సంతకములు చేయబడెను. ఇండియా గవర్నమెంటు తరఫున పి. సి. దేశాయి గారును పాకిస్తాను తరఫున మహమ్మదాలీగారును సంతకములు చేసిరి. ఒడంబడికలో యీ క్రిందికిలిగా కొన్ని షరతులు కలవు.

ఈ ఒడంబడిక ఉభయరాజ్యాల ప్రభుత్వములచే ఖరారుపరచ బడవలెను.

ఏయే వస్తువులు పాకిస్తానుండి ఇండియాకు ఇండియానుండి పాకిస్తానుకు సప్లయి కావలెనో ఏ సరకు ఎంతెంత కావలెనో ఒడంబడికలో జతపరచబడిన ఒకటికంటె అనుబంధ పత్రములలో జాబితాలువారీగా నమోదు చేయబడెను.

విదేశాలనుండి దిగుమతి చేయబడిన సరకులు ఏవైనను ఒకరాజ్యంలో ఉన్నయెడల వాటిని రెండోరాజ్యంలోనికి రవాణా చేయవచ్చును. ఒకరాజ్యమునుండి ఇంకొక రాజ్యమునకు యీ సరకులను రవాణా చేయుటకు కావలసిన రహదారి సౌకర్యములన్నియు కలుగజేయబడవలెను.

ఈ ఒడంబడిక 1-7-48 తేదినుండి 30-6-49 తేదివరకు ఒకసంవత్సరకాలము మాత్రమే అమలులో నుండును. ముదిప్రత్తి సప్లయి విషయములోను నూలుకర్రల విషయములోనుమాత్రం యీ ఒడంబడిక 1-9-48 నుండి 31-8-49 వరకు అమలులోనుండును. ఏవైనా కొన్ని విధములైన సరకుల విషయములో తప్ప, మిగిలినవన్నియూ ఒక రాజ్యములోని వర్తకులు ఇంకొక రాజ్యములోని వర్తకులద్వారా వ్యాపార పరిగా తెప్పించుకొనవలెను. ఏ సరకులను రవాణా చేయవలసియున్నదో ఎంత పరిమితివరకు రవాణా చేయవలసియున్నదో అంతపరిమితివరకు ఆ సరకు రవాణా చేయుటకు ఎనుమతి పర్మిట్లను వర్తకులకు యివ్వవలెను. ఏ సరకులకు గవర్నమెంటువారి కంట్రోలు కలదో అట్టి సరకులను ఆ రాజ్య ప్రభుత్వమే రెండవరాజ్య ప్రభుత్వమునకు పరాసరి సప్లయి చేయవలెను.

గోనుసార విషయములో 9 లక్షల టేళ్ళ నార ఇండియానుంచి సప్లయి చేయబడును ఇండియాలోని మిల్లులకు పనికివచ్చునారను మాత్రమే సప్లయి చేయబడును.

ఒకరాజ్యమునుండి రెండోరాజ్యం ఏసరకును దిగుమతి చేసికొన్నచో ఆ సరకును తిరిగి అచేవిధంగా మరొక రాజ్యానికి ఎగుమతిచేయ కూడదు.

గుజరాత్ చరిత్రలో నవ్యాధ్యాయం

బొంబైరాష్ట్రంలో 17 సంస్థానాల సమైక్యత

సూరత్, జూన్ 10: గుజరాత్ చరిత్రలో ఈరోజు ఒక నవ్యాధ్యాయం ప్రారంభమైనది. మొత్తం 17 పెద్ద సంస్థానాలు, 142 తాలూకాదారులు, [illegible] బొంబాయిరాష్ట్రపు ఉత్తర సరిహద్దులలోని పరుచిల్లాలలో సమైక్యమైనవి. భారతప్రభుత్వ త్రివర్ణ పతాకం ఈ 16 వేల చదరపుమైళ్ల విస్తీర్ణ భూభాగంలో ఎగురవేయబడింది. పరిపాలనకర్తలు ఆయాప్రాంతాలలో అధికారాలను స్వీకరించారు.

దేశపాండేకు ఆరు నెలల కఠిన శిక్ష

న్యూఢిల్లీ, జూన్ 8: హిందూమహాసభ ప్రధాన కార్యదర్శి వి. జి. దేశపాండేగారికి, ప్రొఫెసర్ రామసింగ్ (ఢిల్లీ మహాసభ అధ్యక్షుడు) గారికి ఈరోజు చెరి ఆరునెలల కఠినశిక్షను స్థానిక మేజిస్ట్రేటు విధించాడు.

యు. పి. అసెంబ్లీకి సోషలిస్టు అభ్యర్థి గెలుపు

[illegible], జూన్ 9: [illegible] తొలగుల [illegible] అభ్యర్థి [illegible] ప్రకటించారు.

నిరాధార పదంతులు

కాన్పూరులో జాగ్రతచర్యలు

[illegible]

వీట్‌నాం సభ్యత్వం: ఈటి సభలో చర్చ

రష్యా ప్రతిపాదనపై మత్తయి సమాధానం

ఉదకమండలం, జూన్ 10: ఇక్కడ జరుగుచున్న ఆసియా, దూరప్రాచ్య రాజ్యాల ఆర్థిక సంఘ సమావేశం తరువాత సభా కార్యక్రమంలో చాలా ముందుకు పోగలిగింది.

సోవియెట్ రష్యా ప్రతినిధి కోవిలోవ్ వీట్‌నాం (ఇండోచైనా) సభ్యత్వపు దరఖాస్తును గురించి సభ ముందు చర్చించాలని ప్రతిపాదించాడు. సభాధ్యక్షుడు డా॥ జానమత్తయి వీట్‌నాం దరఖాస్తు కరరును తనకు సోవియెట్ ప్రతినిధి అందజేశారనీ, అయితే, దాని మీద చర్చ మరొకప్పుడుగా వున్నదనీ, (ఎకనామిక్ కమిషనుకు బదులు 'ఎకనామిక్ కౌన్సిల్' అని వున్నది) తెలియజేశాడు. ఈ విషయమై ఐక్యరాజ్య సమితి ఆర్థిక, సాంఘిక మైత్రీనిక సంస్థాన్ని అనుసరించిన పద్ధతిని అనుసరించవలసిందని కోరబోతున్నానని కూడా జానమత్తయిగారన్నారు. అంతటితో వీట్‌నాం సభ్యత్వ సమస్య ఆగింది.

తర్వాతి, ప్రశ్నత్వేతర సంస్థలలో సంప్రతింపులపై నివేదికను సభ్యులు ఆమోదించారు.

ఈ సంఘంలో సభ్యత్వంవున్న ప్రతి దేశ ప్రభుత్వము 'విత్తైసాక్' ఆర్థికరును నామినేట్ చేయవలెనని పాకిస్తాన్ చేసిన ప్రతిపాదనను భారతప్రతినిధులు పరిశీలించారు. ఆర్థికసంఘ పెర్సనేలియెట్‌కు కావలసిన ప్రభుత్వ కానికములను, విరరములను సప్లయి చేయుటలో ఈ ఉద్యోగి సహాయపడగలడు.

పాకిస్తాన్ ప్రతిపాదన సభ్యుల ఆమోదమును పొందినది.

అంతట వ్యాపారాభివృద్ధి కమిటీ నివేదికను చర్చకు తీసుకున్నారు. అమెరికా ప్రతినిధిగన్న సుహాదారు ఏ. బి. కాల్డ్ ఈ కమిటీకి అధ్యక్షుడు. ఇతడు నివేదికను విశదీకరిస్తూ ప్రసంగించాడు. కమిటీసభ్యుల మధ్య ఏకీభావం కుదిరిందని చెప్పాడు.

వివిధ కమిటీల నివేదికలపై చర్చ

ఉదకమండలం, జూన్ 10: ఈవేళ ఆసియా, దూరప్రాచ్య ఆర్థికసంఘం వరదల కంట్రోలు కమిటీ నివేదికను ఆమోదించి వరదల కంట్రోలు విషయమై పని చేయటానికి ఒక శాశ్వత సంఘాన్ని (బ్యూరో) నెలకొల్పటానికి నిర్ణయించినది. ఈ ప్రాంత దేశాలకు టెక్నికల్ సహాయం సంపాదించేమార్గాలను సూచించటానికి టెక్నికల్ కమిటీ నూ చించిన నివేదికను ఆర్థిక సంఘం ఆమోదించినది. ఈ వ్యవహారాలను చూచుటానికి ఒక పర్మనెంట్ పార్టీని నియమించమని ఈ నివేదిక సూచించినది. ఈ ప్రాంత దేశాల వాణిజ్యాన్ని అభివృద్ధి చేసేమార్గాలను పరిశీలించే నిమిత్తం ఏర్పరచబడిన వాణిజ్య కమిటీ తయారుచేసిన నివేదికపై ఆర్థికసంఘం చర్చించినది. జపాన్ పారిశ్రామిక శక్తిని ఈ ప్రాంతపు అభివృద్ధికి వినియోగించే విషయమై వాణిజ్యకమిటీ చేసిన సూచనపై చర్చ జరిగినది.

వాణిజ్యకమిటీ నివేదిక

వాణిజ్యకమిటీ నివేదికలో ఈ కింది అంశాలకు తీర్మానాలు ప్రతిపాదించబడినవి.

1. ఆర్థికసంఘ కార్యాచరణ శాఖలో వాణిజ్యాభివృద్ధిశాఖను ప్రత్యేకంగా నెలకొల్పవలెను. ఈ సంఘసభ్యులయిన దేశాలనుండే సాధ్యమయినంతవరకు నిపుణులను చేర్చి దీనిని ప్రారంభించవలెను. వీరు ఆర్థిక సంఘ కార్యాచరణశాఖలోనూ, విస్తరణ సమితి అనుబంధ సంస్థలలోనూ సహకరిస్తూ ఈ కింది పనులనుచేస్తారు.

(1) ఆర్థికసంఘం నియమించే కార్యాలను నెరవేర్చవలెను. (2) ఈ ప్రాంతాల వాణిజ్యాభివృద్ధికి సంబంధించిన సమస్యలలో, పరిశోధనచేయవలెను. (3) ఆర్థిక సంస్థలకి చెందిన దేశాల ప్రభుత్వాలకు వాణిజ్య సమస్యలపై అవసరమైనచలహాలను ఇవ్వవలెను. (4) వాణిజ్య సంబంధమైన సమస్త విషయాలలో సభ్యులయిన దేశాలకూ కోరినప్పుడల్లా సలహా ఇవ్వవలెను.

2. ఈ ఆర్థిక [illegible] దేశాలన్నీ, తాము ఏ ఏ పదార్థాలను, ఎంతెంతకు ఎగుమతి చేయగలవు, తమకు ఏ ఏ పదార్థాలు, ఎంతెంతకు కావలెను, అన్న విషయాలను పరస్పరం తెలియజేయుటానికి, వాణిజ్య ప్రత్యేక [illegible] ఏర్పరచుకొనుట అవసరం.

3. [illegible]

[illegible] ఆమోదించినది. ఈ ఎంపిక కావలసిన విషయాలను ఈ ప్రాంత దేశాల ప్రభుత్వాలు [illegible] ప్రతిపాదించినవి. ఈ సంఘం ఆమోదించినది. [illegible] ప్రతినిధి ప్రతిపాదించిన సవరణకూడా ఆమోదించబడినది.

[illegible]

[illegible] యాలను అనుసరించి ఉండవలెను. జపాను యొక్క వాణిజ్య పారిశ్రామిక పద్ధతులు, ఈ సంఘాలకి చెందిన దేశాల అభివృద్ధికి సాయపడటం ప్రధానంగా పరిగణించవలెను. జపాను పారిశ్రామిక సందర్శనలను ఈ ప్రాంతాలకు వినియోగించటంలో ప్రస్తుతం ఉన్న ఇబ్బందులను పరిశీలించటానికి కొంతమంది నిపుణులతో ఒక వర్కింగు పార్టీని నియమించవలెను.

4. ఈ ప్రాంతపుదేశాల వాణిజ్యం అభివృద్ధి చెందకపోవటానికి ప్రధాన కారణం విదేశద్రవ్యాల మారకంలో గల ఇబ్బందులే. ఈ విషయమై ఈ ఇబ్బందులను తొలగిస్తూ ప్రత్యేక యేర్పాట్లను చేయటానికి సంఘ కార్యాచరణశాఖ ప్రయత్నించవలెను.

చర్చ

ఈ తీర్మానాలలో కూడిన నివేదికను ఇండియా ప్రతినిధి సీతారామరెడ్డిగారు ప్రతిపాదించారు. చైనా ప్రతినిధి బలపరిచారు. రష్యా ప్రతినిధీ, ఇండోనేషియా ప్రతినిధీ అయిన కోవిలోవ్ మరి నివేదికను గురించి ఈ క్రింది విధంగా మాట్లాడాడు.

"వాణిజ్యాభివృద్ధి విషయమై ఈ దేశాలు చేసుకునే ఒడంబడికలు కేవలం బాగా టేపీ వ్యాపారాభివృద్ధి మాత్రమే ఉండవలెను. కాని అందులో రాజకీయ, సైనిక, ఆర్థిక విధానాలకు సంబంధించిన అంశాలేమీ ఉండకూడదు. పశ్చిమ యూరపు దేశాలకు అమెరికా సహాయం చేస్తున్నది. అందులో ఈ నిబంధనలు చేర్చబడినవి. ఈ సహాయంతో ఈ సంఘానికి చెందిన దేశాలు విదేశాలకు తమ ప్రాంతంలో సైనిక స్థావరాలను ఇవ్వటం జరగకూడదు. దీనికి సంబంధించిన ఒడంబడికలలో యీ దేశాల స్వతంత్ర ప్రతిపత్తికి హానికరమైన వేవీ ఉండకూడదు."

బ్రిటిష్ ప్రతినిధి స్టెంట్ మాట్లాడుతూ ఈ వాణిజ్య దూరప్రాచ్య శాంతిసంఘ అధికారాన్ని తోసిరాజంటున్నదనీ, జపాన్ విషయమై ఇది చేసుకొనబోయే ఒడంబడికలన్నీ, దూరప్రాచ్యశాంతిసంఘం నిర్ణయించబోయే 'జపాన్ శాంతి ఒడంబడిక'ను అనుసరించి ఉండవలెనని తీర్మానంలో సవరణచేయవలెనని ప్రతిపాదించాడు. డచ్చి ప్రతినిధి గెల్సెర్ దీనిని సమర్థించాడు.

ఫ్రెంచిప్రతినిధి 'మో' ఈ కింది సవరణప్రతిపాదించాడు: "ఈ ప్రాంత దేశాలు జపాన్‌కు ముడిపదార్థాలను సప్లయి చేయటానికిముందే జపాన్ వీటికి యంత్రపరికరాలను సప్లయిచేయవలెను."

ఫిలిప్పీన్స్ ప్రతినిధి బిరాలే ఈవిధంగా మాట్లాడాడు: "జపాన్‌తో ఈ ప్రాంతదేశాలు చేసుకునే ఏర్పాట్లు దూరప్రాచ్య శాంతిసంఘ శాంతి ఒడంబడిక విధానాన్ని అనుసరించి ఉండవలెను. జపాను పారిశ్రామిక సంపదలను వినియోగించటంలోగల ఇబ్బందులను ఆలోచించటానికి ప్రత్యేక వర్కింగుపార్టీ అవసరం."

ఇండియా హెచ్చరిక

ఇండియా ప్రతినిధి సీతారామరెడ్డిగారు ఈకింది విధంగా హెచ్చరించారు:

ఈతీర్మానాలను అందరూ ఆమోదించవలెను. సమితి దూరప్రాచ్య శాంతిసంఘం జపానులో తాననుసరించే విధానాన్ని నిర్ణయించేవరకూ ఈ ప్రాంతదేశాల వాణిజ్యాభివృద్ధిని ఆపివుంచటానికి వీలులేదు. ఈ తీర్మానం ఆ సంఘ హక్కులకు భేదిగా కరంగాలేదు."

చైనాప్రతినిధి ఇండియాతో ఏకీభవించాడు. పాకిస్తాన్ ప్రతినిధి డా॥ హైదరీ తీర్మానాన్ని సమర్థిస్తూ, "కమిటీజపాన్ ప్రజల బలితాన్ని ఒకపద్ధతిలో నిర్ణయించాలని ప్రతిపాదిస్తున్నది. ఇందులో వారికి ప్రాతినిధ్యం లేదు. ఇకముందయినా వారికి ప్రాతినిధ్యం ఇవ్వవలెను." అని సూచించాడు.

బ్రిటిషు సవరణ ప్రతిపాదనను వోటుకు పెట్టగా 6 గురు అనుకూలంగా, 5 గురు ప్రతికూలంగానూ వోటుచేశారు. ముగ్గురు తటస్థంగావున్నారు. దానిమీద అధ్యక్షుడు డా॥ జానమత్తయి ఈవిధంగా రూలింగు ఇచ్చాడు: "ఈ సవరణపై రేపుకూడా వోటు తీసుకోవలసియుండి అప్పుడుకూడా ఇదేవిధంగా వుంటే సవరణ రద్దుచేయబడుతుంది."

జపాన్ పారిశ్రామిక శక్తిని ఈ దేశాల అభివృద్ధికి వినియోగించటంలోగల ఇబ్బందులను పరిశీలించటానికి ఒక పర్మనెంటు పార్టీని నియమించాలని 3వ తీర్మానం ప్రతిపాదించగా, ఆ పర్మనెంటు పార్టీ దూరప్రాచ్య శాంతి సంఘంతోనూ, జపాన్‌లోని అధికారులతోనూ సంప్రదించవలెనన్న నియమాన్ని బ్రిటిషుప్రతినిధి ప్రతిపాదించాడు. ఇది ఆమోదించబడినది. ఫ్రెంచి ప్రతినిధి ప్రతిపాదించిన సవరణకూడా ఆమోదించబడినది.

[illegible]

"నైతికవిజయముని పబ్లిక్‌ను సమర్థించినవారిదే"

—ముఖర్జీ

ఉదకమండలం, జూన్ 9: ఇండోనీసియన్ రిపబ్లిక్ సభ్యత్వ సమస్యను మరుసటిదినంవరకు ఆపివుంచ ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంఘము గానించిన నిర్ణయము నాకు ఆశ్చర్యము కలిగించలేదు. రిపబ్లిక్‌కోర్కెను సమర్థించినవారికి నైతికవిజయము సంప్రాప్తమైనదని యిప్పటికి భావించుచున్నాను' అని భారత ప్రభుత్వ రాయబారవర్గ నాయకుడు డా॥ శ్యామప్రసాదముఖర్జీగారు చెప్పారి.

"ఆసియా దేశములలో నధికభాగము రిపబ్లిక్‌కు సభ్యత్వ మొసంగుటకు అనుకూలముగా నుండెనను విషయమును గుర్తించవలెను. ఆసియాలోని దేశములు కాకుండా ఆసియా, దూరప్రాచ్యసంఘములో సభ్యత్వము వహించుచున్న బలీయములగు మూడురాజ్యముల తోడ్పాటుతో రిపబ్లిక్‌సభ్యత్వ సమస్యను మరుసటిదినపరకు ఆపివుంచు నిర్ణయము గావింపబడినది. ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యమునకై ఇండోనీసియన్ రిపబ్లిక్ సాగించుచున్న పోరాటము జయముగా ముగియునని, అందరికి గౌరవప్రదమగు పరిష్కారము త్వరలో కుదురునని ఆశించుచున్నాను' అని డా॥ ముఖర్జీగారు చెప్పారి.

(అ. ప్రె.)

సామ్రాజ్యదేశాలకు ఇంకనూ గొప్ప పలుకుబడి

ఉదకమండలం, జూన్ 9: సభ్యత్వమునకై ఇండోనీసియా పెట్టిన దరఖాస్తును ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘము మరుసటి సమావేశమునకు ఆపివుంచుటనుబట్టి సూచినను, వోటింగు వివరములనుబట్టి సూచినను సామ్రాజ్యదేశములకు యింకను పలుకుబడి విస్తారముగా నున్నదను విషయము స్పష్టమగుచున్నది. ఆసియా ఖండమునందలి స్వతంత్ర దేశములు కొన్ని ఆసియా జెలుపలనున్నట్టియు, తమ దేశములలో ఆర్థిక హక్కులు కలిగియున్నట్టి రాజ్యముల చేప్పచేతిలలో నుండుట సంతోషకరము, అని సంఘసమావేశసమయమున తన దేశప్రేయమును కనిపెట్టియున్న ఇండోనీసియన్ ప్రతినిధి డా॥ సాదర్నో గారు చెప్పారి.

ఇండోనీసియావారి కోర్కెను తమ కోర్కెగా పరిగణించి ఉత్సాహముతో, పట్టుదలతో దానిని సమర్థించిన భారతదేశ ప్రధానికి భారత రాయబారవర్గమునకు, ఇతర రాయబారవర్గములకు ఆయన కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించెను. తమ దరఖాస్తును విచారించుటకు ఆసియా, దూరప్రాచ్య ఆర్థికసంఘము మరల సమావేశమునప్పుడు పరిస్థితులు తమకు అనుకూలముగా పరిణమించునని ఆయన ఆశించెను.

ఢిల్లీలో కాంగ్రెసుపార్టీ పితూరీశాఖ

ఢిల్లీ, జూన్ 9: ఢిల్లీ కేంద్ర రాజధానిలోని కాంగ్రెసు పార్టీకార్యాలయానికి ఆనుకుని కాంగ్రెసుపార్టీ [illegible] కార్యకర్తల [illegible] పరిశీలించుటకు కంట్రోలు [illegible] ఏర్పాటు [illegible] ఈ [illegible] కంట్రోలు [illegible] ఆమోదించినది. ఈ [illegible] ప్రజల [illegible] కంట్రోలు [illegible] కంట్రోలు [illegible] కంట్రోలు

ఎల్క్ట్రికల్ సామానులు

అన్నిరకాలైన ఇండియన్ బల్బులు, లాంప్స్ ఫిటింగ్సు వైరులు వేయదగినవి వర్తకులు మరియు కన్జ్యూమర్లకు దొరకును. జాబులు ఇంగ్లీషులో వ్రాయబడును. V. T. Swami & Co., T. P. Koil Lane, Madras 5.

EDUCATIONAL

శ్రీ వేంకటేశ్వర ఓరియంటల్ కాలేజి, తిరుపతి.

1-7-48 నుండి తరగతులు మొదలగును.

రెండవ గ్రాంథి (అప్పైర చేంతి) లోను, మూడవ గ్రాంథి (వ్యాసం) లోను, నాల్గవ గ్రాంథి (వ్యాకరణ) లోను, అయిదవ గ్రాంథి (సాహిత్య) లోను చదువుతి తరగతులు: 2-వ తెలుగు, 2-వ హిందీ, 2-వ రచనలలో విద్యార్థులు తరగతులు చదువుట మొదలగు ప్రవేశము కొరకు నిర్ణీత ఫారములో 15-6-1948 లేదీలోపు దరఖాస్తులు చిత్తూరు జిల్లా, తిరుపతి పోస్టు ఆఫీసు ప్రిన్సిపాలుకు పంపవలయును. దూరపు ప్రాంతాల వారు పంపవలయు దరఖాస్తులు రాష్ట్ర స్టాంపు అంటించి. స్వంత అడ్రసు వ్రాసిన కవరు పంపినచో, పైన తెలిపిన దరఖాస్తు ఫారములు పొందవచ్చును.

గమనిక:— అందరకు నేటి ప్రకటనము మాత్రమే ముందును. వర్షవారీ స్టయిపెండ్ విధానము నిలిపి వేయబడినది.

పి. వి. రామానుజస్వామి, ప్రిన్సిపాలు.

మీటింగు నోటీసు

కరాచి మ్యూచుయల్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్., అజ్మీరు.

ఇందుమూలమున తెలియపరచునదేమనగా (1) 1947-వ సంవత్సరము డిసెంబరు 31 తేదీలో అంతమయ్యే సంవత్సరమునకు సంబంధించిన కంపెనీ యొక్క అకౌంట్లు మరియు బాలెన్సు షీటును, సాలుసరి నివేదికను పరిశీలించుట మరియు ఆమోదించుట. (2) రాబోవు ప్రకారము విరమించుచున్న డైరెక్టర్ల స్థానములో నుండు డైరెక్టర్లను ఎన్నుకొనుట, 37-వ ఆర్టికిల్ ప్రకారము వారు తిరిగి ఎన్నుకొనబడుట అగుట. (3) 1948-వ సంవత్సరమునకు ఆడిటర్లను నియమించి వారి పారితోషికము నిర్ణయించుట. (4) చైర్మన్ అనుమతితో మీటింగుకు ప్రవేశపెట్టబడు ఏ ఇతర విషయమైనను పరిశీలించుట. అను యీ వైకార్యక్రమనిర్వహణకుగాను కంపెనీ యొక్క ద్వితీయ సాధారణ సర్వసభ్యసమావేశము 1948-వ సంవత్సరము జూన్ 27-వ తేది ఆదివారము ఉదయము 10 గంటలకు అజ్మీరు నయా బజారులో, "శారద అమర్ బిల్డింగు" నందు జరుగును.

N. B. ఏ సభ్యునైనను మీటింగుకు రాజాలక పోయినచో, అతని ప్రాక్సీగా ఏ ఇతర సభ్యునైనను నియమించవచ్చును. అతనిని నియమించుచున్న పత్రము నిర్ణీత ఫారములో (ఆర్టికిల్ నెం 34 చూడుడు) వ్రాసి స్టాంపు అంటించి, సంతకముచేసి నర్టిఫైచేయబడవలయును అట్టి పత్రము మీటింగు జరపు సైటుకు 72 గంటలు తక్కువకాకుండ ముందుగా ఆఫీసుకు చేరవలయును.

బోర్డు ఆజ్ఞపుమేరకు,
ఎల్. బి. సుజన్,
12-6-1948. మేనేజింగ్ డైరెక్టరు.

ప్రకటన

శ్రీ విజయనగరం మహారాజా వారి సంస్కృతకళాశాలయందు పనిచేయుటకు యీ క్రింది పదవులకు దరఖాస్తుచేయవలెను. (1) సామవేద పండితులు. (2) యజుర్వేద పండితులు. (3) తెలుగు ఉపపండితుడు.

పూర్వ అనుభవము ముఖ్యము. వేతనము రు 40-1-60 యివ్వబడును. ఆయుపు రక్షణము నెలకు రు 11-0-0. దరఖాస్తు యితర వివరములకు ఈక్రింది చిరునామా వ్రాయవలెను. దరఖాస్తులు 15-6-48 లేదీలోపున చేరవలెను.

శ్రీ విజయనగరము మహారాజా వారు, నెల్లిమర్ల, విజయనగరం.
ప్రిన్సిపాలు.

యుద్ధంచేయకే విజయ సాధన

కమ్యూనిస్టుల కొత్తపద్ధతి

దక్షిణాఫ్రికా మాజీ ప్రధాని స్మట్స్ విరసన

కేంబ్రిడ్జి, జూన్ 10: కమ్యూనిస్టులు ప్రపంచాధిపత్యమునకై యాచలంచుచున్న నూతనపద్ధతిని, 'యుద్ధంలేకుండా జయించు ఉపద్రవకరమైన పద్ధతిని' నేడు జనరల్ జాన్ స్మట్సు తీవ్రముగా ఖండించెను.

అతి ప్రాచీనమైన కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయాధ్యక్షుడు సదనిని స్వీకరించు సమయమున ఆయన నాల్గింటి ఉపన్యాసము గావించెను.

"యుద్ధము రాబోవుచున్నదని యిప్పుడు పదేపదే చెప్పుచున్నారు. కాని యిది తప్పు. నిజపరిస్థితి యింతకు అత్యంత భిన్నముగానున్నది. ఇంతమాత్రము చేత అది తక్కువ ప్రమాదకరముకాదు. నూతన ఆశయధారులైనవారు దురాక్రమణకై ప్రాచీన పద్ధతులకంటె అన్యమైన, విలక్షణమైన పద్ధతిని కనుగొనియున్నారు. నూతన దృక్పథములన్నను, ఈ దృక్పథమునకు అనుగుణమగు నూతనపద్ధతులన్నను యుద్ధము లేకుండ ప్రపంచాధిపత్యము చేపట్టదలిచినను. ప్రపంచస్వరూపమును మార్చివేయు మహోద్యమ మిప్పుడు జరుగుచున్నది. యుద్ధము చచ్చినను, రాకపోయినను ప్రపంచము సంపూర్ణముగా మారిపోవును. గొప్పరాజ్యముల వారందరు యుద్ధమును వారింపవలెనని ఆసక్తత కెంచుచున్నారు. మరియొక మహాయుద్ధము చేయు స్థితిలో యెవ్వరునులేరు. మరియొక యుద్ధములో ప్రవేశించుట కేలను ఇష్టపడని అందరు గ్రహించుచున్నారు. యుద్ధమున్న ప్రపంచము భీతిల్లుచున్నదని యూరోపు ఐరోపా రాజ్యములవారెరుంగుదురు. ఈ యుద్ధభయమును వారు స్వప్రయోజనమునకై ఉపయోగించుకొనుచున్నారు. తమ ప్రతిపక్షులు పోరాడవని, తమ దురాక్రమణలను చూచి యూరకుందురని వారు తలచుచున్నారు. నిజంగా యుద్ధం జరుగు ఉపద్రవములేకుండా ఈ ఆట ఆడవచ్చునని వారు తలచుచుండు వరకు, నూతన దురాక్రమణ పద్ధతిని వారు సాగించుచుందురు. యుద్ధంకంటె యిదిమానవ స్వాతంత్ర్యమునకు యెక్కువ అనర్థదాయకము. అసంసిద్ధత ఈవల్లఉపద్రవము హెచ్చినది ఈవిధమైన దురాక్రమణకు యుద్ధ ప్రతిఘాతమును, వివిధ దేశములు తమ సైన్యములను నిరాయుధము గావించుట, అసంసిద్ధత దోహదములు. మనము ఉపద్రవకరమగు యుగములోనున్నాము. మనము భీతితో జీవింపవలసియున్నది."

ప్రథమ ప్రపంచ మహాసంగ్రామములో రష్యా పతనానంతరము కమ్యూనిజముకు యెట్లు దోహదముకలిగినది, మహామేధావులైన రష్యనుల నాయకత్వమున రష్యా పాటకపు జనము ఏకమై ప్రపంచములో యెట్లుప్రబలులైనది జనరల్ స్మట్సు వివరించి, 'ఇట్లనుటచేత సోవియట్ కమ్యూనిజము ప్రపంచ ప్రజల హృదయమును నాకర్షించుచున్నది. వెలుపలి ప్రపంచమునకు కోటానుకోట్ల బానిసజనము పునర్వికాసమునొందినట్లు కనిపించుచున్నది. యుద్ధములో రష్యాకు కనివిని యెరిగియుండనంతటి విజయములు కలుగుటవల్ల ప్రజలు న్యామోహితులగుచున్నారు. నిజముగా ఈవిజయము పశ్చిమదేశముల సహకారాత్మకమగు యుద్ధకృషివల్లకలిగినవని. ఈ విజయోత్సాహముతో రష్యావారు అలసిపోయినట్టి, యుద్ధముచేసిచేసి, విసిగివేసారినట్టి, నిరాశజెంది యున్నట్టి పశ్చిమదేశములపై కఠోరమగు దురాక్రమణ చేయుచున్నారు. కమ్యూనిజమును ప్రపంచమంట ప్రచారము చేయుటకు బలీయమైన సంస్థలను, పంపను పంక్తియను నూతన పద్ధతి దానికలదు. ఇట్టి పరిస్థితులలో యేమిజరుగునను విషయము యిటీవలి మాస్కు ఐరోపాదేశముల చరిత్రపై అంకితమైయున్నది. ఆ ప్రాంతములో రష్యాకు అనేక ఆశ్రితులేర్పడుటయు, ఇంకను పశ్చిమముగాను, దక్షిణముగాను రష్యా విస్తరించుటయు తటస్థించినది. నాజీ జర్మనీ స్థానమును రష్యా ఆక్రమించుటతోను, వారి పరిపాలనా విధానము ప్రజాస్వామ్యమనా తప్పు పేర పిలువబడుటతోను ఈ యుద్ధములో మనమే మహత్తరమైన సిద్ధాంతములకై పోరాడితిమా అని తుడిచివేయబడినవి. పాశ్చాత్యదేశముల ప్రజాప్రతినిధి పద్ధతులను ఫాసిస్టు పద్ధతులని, సామ్రాజ్యవాదుల పద్ధతులని సోవియట్ రష్యా చెప్పుచున్నది. పరిస్థితులు యెంత ఉపద్రవకరముగా నున్నవో యిదివరకే తెలిసికొనబడినది. పశ్చిమ ఐరోపా దేశములు యుద్ధముగల్ల కలిగిన అనర్థములనుండి కోలుకొనుచున్నది. ఈ ప్రమాదము నెదుర్కొనుటకు అమెరికాలో విస్తారముగా ధనము సేకరింపబడుచున్నవి. కమ్యూనిజము ఒత్తిడి పశ్చిమ ఐరోపాదేశముల వారిని ఏకముచేయుచున్నది. రష్యా ఒత్తిడి నెదుర్కొనుటకును, పశ్చిమ ఐరోపాదేశముల క్షేమలాభములను, నాగరికతను కాపాడుటకును వారు ఒక బలీయమగు యూనియనుగా యేర్పడుచున్నారు' అని జనరలు స్మట్సు నుడివెను.

బళ్లారి సరిహద్దు గ్రామాలపై రజాకార్ల దాడి

అక్షతస్తిదోపిడి

(స్వకీయ విలేఖరి)

బళ్లారి, జూన్ 9: బళ్లారి హైదరాబాదు సరిహద్దులలోనున్న కోలూరుగ్రామంలోని హిందూగృహములపై రజాకార్లు దాడిచేసి దాదాపు లక్షరూపాయల విలువగల ఆస్తినిదోచుకొనిపోయినారని ఒక్కసారి వార్తలు చేరినవి. ఈ గ్రామము గుంతకల్లుకు అతిదగ్గరగా ఉన్నది. ఇదిలిగట్టుపల్లి సంపాసాగరం గ్రామమున్నది. సంపాసాగరంలో యూనియన్ పోలీసు కాపలా యున్నది. హైదరాబాదు సంస్థానములోని నాయతీ అనగ్రామంపై రజాకార్లు, నిజాంపోలీసులు కలసి దాడిచేసి గ్రామస్థులను దోచుకొని పోయినారనికూడ యిక్కడకు వార్తలు చేరినవి. హడావుడి కాలూకా పోలీసులు రుర్రప్ప, ఎల్లప్ప అను యిరువురు సంస్థానవాస్తవ్యులను అనామానంపై అరెస్టుచేసిరి. సన్యాసిమాదిరిగా వేషం వేసుకొన్న ఒక వ్యక్తిని అనామానంపై అరోనిపోలీసులు అరెస్టుచేసిరి. అరోని పోలీసులు యింతవరకు 7 గురిని అరెస్టుచేసిరి. ఈ ప్రాంతములగుండా హైదరాబాదుకు రహస్యరవాణాచేయబడుచున్న రెండువేల రూపాయల విలువగల నుద్దు స్వాధీనం చేసుకొనబడెను. అరెస్టు చేయబడిన ముస్లిముల వద్దనుండి పోలీసులు ఏడువేల రూపాయలను స్వాధీనంచేసుకొనిరి. హైదరాబాదు సంస్థానములోని కోబాల్ గ్రామంలో కాంగ్రెసువాదుల ఊరేగింపును రజాకార్లు చెదరగొట్టినారని యిక్కడకు వార్తలు చేరినవి. వారు కాంగ్రెసువాదుల నుండి జాతీయ పతాకమును దౌర్జన్యంగా లాగుకొని చించివేసినారట.

బీరార్ సరిహద్దులో రజాకార్ల దాడి

నాగపూరు, జూన్ 9: బీరారు సరిహద్దు నానుకొనియున్న నైజామ్ గ్రామములలో రజాకార్లు, నైజామ్ సైనికులు జరుపుచున్న అత్యాచారములు మరికొన్ని వినవచ్చుచున్నవి. బీరారు సరిహద్దుకు 3 మైళ్ల దూరములోని ఉస్వాన్ అను గ్రామములో ఒక మార్వాడీ ఇంటిని, ఒక మరాఠీ స్త్రీ ఇంటిని యూనిఫారములు ధరించిన 50 మంది సాయుధ ముస్లిములు ముట్టడించి కొల్లగొట్టిరి. వారు మార్వాడీ ముఖమును కాల్చివేసిరట. మరాఠీ స్త్రీని విపరీతముగా కొట్టి బల్లెములతో పొడిచిరట. గ్రామస్థులు భయపడి బీరారు శాలు కాలలోనికి పారిపోవుచున్నారు.

కాండూరు అను మరొక నైజాం గ్రామములో నారాయణరావు అను పల్లెవాని ఇంటిపై సాయుధ రజాకార్లు 30, 35 మంది దండెత్తి అతనిని, అతని పినతండ్రిని చంపివేసిరని మరొక వార్త తెలుపుచున్నది.

జయప్రకాశ్ నారాయణ

విజయవాడ, జూన్ 10: హైదరాబాదు కృష్ణాజిల్లా సరిహద్దుప్రాంతములలో రెండురోజులపాటు పర్యటించే నిమిత్తం జయప్రకాశ్ నారాయణ్ శనివారము నాడు విజయవాడ రాబోవుచున్నాడు. ఆయనపర్యటనకు హైదరాబాదు సంస్థాన సోషలిస్టుపార్టీ అన్నివేర్పాట్లను చేయుచున్నది. శనివారము సాయంత్రము జయప్రకాశ్ విజయవాడలో ఉపన్యాసమిచ్చును.

మద్రాసు రేడియో

ఆదివారం, జూన్ 13.

మదరాసు (2):—7 స్వాగతం 7-10 తెలుగు వార్తలు. 7-20 అరియకుడి రామానుజయ్యంగారు 8 ఇ. వార్తలు. 1 గ. టి. వి. వసంత, ఆర్కెస్ట్రా. 1-30 ఇ. వార్తలు. 2-5 తెలుగు వార్తలు 2-15 ఆటవిడుపు-పిల్లల కార్యక్రమం. 3 ఎం.డి. పార్థసారథి పాట, 5-30 ఇ. ఎస్. శ్రీనివాసమూర్తి, పాట. 6-ఇ. వార్తలు. 6-30 గ్రామస్థులకు-బుర్రకథ. 7-15 తెలుగు వార్తలు. 7-30 శ్రోతల పరిచయం. 7-45 శిష్ట బ్రహ్మయ్యశాస్త్రి, వీణేలు. 8-30 కె. ఎస్. రాజం. 9-ఇ. వార్తలు. 9-30 ఉస్తాదు ఘులాంఖాను. 9-40 పి. ఎస్. రాఘవరావు, పాట. ఇతర వివరములకొరకు.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 11:

వేరుసెనగ: (148 పౌ 1-8 ఎక్సు లోస్టా గిడ్డంగులు) మెక్సికో (సిల్వుటాప్సు తోసహా) బజారు రు. 143-0-0
ఆఫీసువద్ద రు.
వేరుసెనగనూనె: ఎక్సుపెల్లర్ (టాల్‌కోల్) (సిల్వుటాప్సుతో సహా) రు. 800-0-0
(గ్యారంటీ)
అముదం బజారుడెలివరీ ఎక్సుపెల్లర్ పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది మొదటిరకం రు. 855-0-0
కొబ్బరినూనె (39 పౌను గల డబ్బా) రు. 25-8-9

బంగారు-పండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-8 ఎడ్వర్డు బొమ్మ సిల్వుటాప్సుతో సహా రు 76-12-0 పెట్లా బంగారు తులం 117-8-0 మూసబంగారు 116-4-0. సీమపండి తులం 100-8 (రెడి) 76-8-0 తులం పండి 1-13-0.

పంచదార

2 అందరు "హారిసనర్" రు. 105-4 9
2 అందరు "కాన్సూరు" రు. 106 0-9
"ధూరా" (25 పౌను) రు. 14-0-9
కలకండ (25 పౌను) రు. 14-8-0

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 10:

జూలై 36.50/36.51 అక్టోబరు 33.05/33.08 డిసెంబరు 32.55/ మార్చి 32.36/ మే 32.05/ నా. జూలై 31.50/ నా. అక్టోబర్ 29.05/ నా.

మిడ్లింగ్ హోజరు 33.30
అక్టోబరు (కరిష్ణధర) 33.28
(కనిష్టధర) 33.05

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల 33.25
నిన్న 33.30
,, ముగింపు వెల 33.05
నిన్న 33.09

Educational

HINDU COLLEGE
MASULIPATAM.
Reopens on 24th June 1948

B. A.

Group I-Mathematics I (Main) Physics (Subsidiary)
Group II A-Physics (Main) Maths. or chemistry (Subsidiary)
Group V-Economics (Main) History (Subsidiary)
B Sc. Botany (Main) zoology & chemistry (Subsidiary)

INTERMEDIATE

Offers wide variety of optionals under Part III Mathematics, Physics, Chemistry, Botany, Biology Accountancy, Banking, Economc, Geography, Indian History, British History and Logic.

Experienced staff-Individual attention under our Tutorial system Splendid Facilities for games-Good results year after year-Numerous First classes and distinctions,

Admissions to Classes I & III from 16 th June 1948 onwards,

Applications to be in the prescribed form obtainable from the College office. All the particulars required there in to be furnished.

K. SIVARAMAKRISHNA RAO
Principal

SINGER THE DEPENDABLE RADIO

సింగర్ రేడియోలు
43, నర్సింగేట్ వీధి, బొంబాయి 1.

వికటన్ మార్కు వక్కపొడి
50 కాపీ ప్యాకెటు అ. 9
గ్రోసు రు. 7?
నెలకు రు 60/- నుండి రు 100-లవరకు జీతం మీద కార్యవర్తు కావలెను
వికటన్ కార్యాలయము, 11 వీధి, మద్రాసు.

నోటీసు

కంఠం గ్రామం శమ్మా మదుపేటి అను మైనరు తాలూరు సంద్యాల మండలములోని అప్పుడు దుర్వ్యవసనములకు లోనై తండ్రి గోవిందయ్య అన్యాక్రాంతములు చేయుటకు మత్నించుచున్నాడు. అట్టి అన్యాక్రాంతములు మైనరును బద్దవదుపవు. ఆ ఆస్తిని విక్రయించుకొన గోడువాడు గమనించగలడు.

పుల్లమ్మ మైనరు గార్డియన్ తల్లి,
కంఠం, ది 7-6-48.

స్థిరపడిన వ్యాపారస్థులకు, నెలసరి కోటా రజను 1-8 రు. 69/- చొప్పున 1 పా. ఓవల్‌టిన్ డబ్బాలు ఒక పౌను, గ్రోసు 1-8 రు. 16/- చొ. 2 గ్రోసుల కొమను పెన్సిళ్ళు దొరకును. మీ ఆర్డరులను వెంటనే పంపుడు.

The Bharat Commercial Syndicate Limited,
P. B. No. 41, SALEM.

అచ్చమైన స్విస్ లివర్ వాచీలు

నెం. 10
నెం. 20-బి. క్రోంకేసు సెంటర్ సెకండ్ డేడియం రూ. 22-8.
నెం. 10-బి మేలిరకం. రూ. 30-8.
నెం. 10 బి శ్రేష్ఠమైనది 3 పిన్‌కేస్ 7 రాళ్లు రూ. 36-0
నెం. 0-ఎ, రిడో 15 రాళ్ల స్టీల్ డ్యాక్ రు 42-0.

నెం. 4 ఎ.
వాటర్ ప్రూఫ్ హైక్లాస్ సిల్వర్ 15 రాళ్లు క్రోం కేసు స్టీల్ డ్యాక్. రేడియమ్ రు. 67-0.
రిడో 17 రాళ్ళు సెంటర్ సెకండ్ రు. 105-5
స్త్రీలకు హైక్లాస్ 17 రాళ్ళ చెక్కిన అందమైన ఆకారము, దళసరి పట్టా. బుల్లా గ్లాస్ అమర్చినది.

నెం. 3
స్పెషల్ క్వాలిటి. ఆధునిక డిజైను ప్లాటు 10పట్టలపూదీ, రోల్డుగోల్డు కేసు 15 రాళ్ళు లివరు తొరధర రు. 85.

నెం. 8, రోల్డుగోల్డు, స్టీల్ డ్యాక్ రు. 110 నెం. 9, క్రోం, స్టీల్ డ్యాక్ రు. 95.

ఒకసారి 6 వాచీలకు 12½%, రజను. అపైన కొనువారికి 25% డిస్కౌంటు యివ్వబడును.

OMER & Co. (IMPORTERS)
142/6 Radha Bazar Street, Calcutta.

ఆంధ్రదేశములో ఎక్కువగా బహుమతులు పంచిన గ్యారంటీ కంపెనీ!

రూ. 20,000 గెలవండి!

గవర్నమెంటు రిజిస్టర్డు నెం. 730 పోటీ నెం D

దీనియొక్క సీలు అన్సరు మద్రాసు ప్రెమియరు బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారిదగ్గ సీలుతోసే వుంచడమైనది సీలు అన్సరుతో అంతా రైటుగా పంపినవారికి రు. 12,000 లు మొదటి బహుమతి. మొదటి రెండువరుసలు రైటుగా పంపినవారికి రు. 5,000 రెండవ బహుమతి. మొదటి ఒకవరుస రైటుగా పంపినవారికి రు. 2,000 లు మూడవ బహుమతి. మొదటి రెండు సంఖ్యలు 42 రైటుగా పంపినవారికి రు. 1,000 నాలుగవ బహుమతిన్నీ ఇవ్వబడును.

పోష్టు చేయుటకు ఆఖరు దినము 19-6-48
ఫలితములు 29-6-48

ప్రవేశరుసుము 1 చతురముకు రు. 1-0-0. 6 చతురములకు రు. 5-0-0 లు.

యీ చతురములో 3 మొదలు 18 వరకు గల సంఖ్యలు వాడి, అడ్డము, నిలువు, మూలగాగాని వేసి కూడినచో 42 మొత్తం రావలెను. ప్రతి చతురములోను ఒక సంఖ్య ఒకసారి మాత్రమే వాడవలెను: ప్రవేశరుసుము మనియార్డరు ద్వారా గాని, పోష్టల్ ఆర్డర్ ద్వారా గాని, పంపి తెల్లకాగితంపైని యెన్ని చతురములైనా వేసి 6 చతురములకు 5/-లు చొప్పున పంపవలెను. మనియార్డరు కట్టిన రశీదు చతురములలోపాటు పంపవలెను. ఫలితములకు 0-1-6 కవరుపై మా అడ్రసు వ్రాసి పంపవలెను. ప్రవేశరుసుములను బట్టిపై బహుమతులు సొమ్ము మార్చబడును. యీ పోటీ విషయములో మేనేజరుగారి తీర్పు ఖాయముగా నుండును. మద్రాసులో వున్నవారు మా ఆఫీసుకు 19-6-48 సాయంకాలం 5 గంటలవరకు వచ్చి చతురములు సొమ్ము కట్టవచ్చును.

నెం. బి	సీలు	అన్సరు	
1	11	6	16
18	14	3	9
5	5	12	2
10	4	13	7

మనియార్డర్లు చతురములు యీక్రింది అడ్రసుకు పంపవలెను.

THE LEO TRADING COMPANY,
9, Singanna Naicken St., (A. M.) MADRAS, 1.

Firestone

ఇండియాలో రబ్బరుచేయబడిన మొదటి రైలుపు లంచువైరును కనిపెట్టినవారు.

బెల్జియం టైరును ప్రవేశపెట్టినవారు

మొదటి సూపర్-బెలూను ప్రకటించుచున్నారు

ఇండియాలో తయారు చేయబడినది

బైలుబోళ్ళకు సర్వరకాల సూపరు సూపర్ బెలూను పొందుటకు పెంపొందించుటకు ఫైరస్టోనువారు గర్వపడుచున్నారు. మెల్లు అంచు టైరు యీ రేటులో మొదటిసారి ప్రయోగిస్తే. ఫైరస్టోన్ కంపెనీలో భూమిలోనివారికి పెంపొందించుటలో తయారుచేయబడిన సూపర్ బెలూన్ టైర్లకో కారును నడుపుట సౌఖ్యప్రదమగా నుండును

అనేకవిధములగు పరీక్షలను యీ టైరులో ఎక్కువగా చూపబడిన దిగ్భ్రాంతి చేసినూ తక్కువ ప్రయోగాలో నుపయోగపడుట తెలుస్తుంది. ఎట్టి నాణ్యతలలోనైనను ఏ టైర్లకైనను సరి చేయుటకు లభించును. సూపర్ బెలూనుపైను రోడ్డుపైన ఒడుదుడుకులు, గుడుసులు మీకూరు తగలవు

ఫైరస్టోనువారి సూపర్ సూపర్ బెలూను కారు ఒడుదుడుకులను పెట్టుటలో శ్రేష్ఠమైనది. సుఖమును సడుపుతుంది. కారుకుంపుటకు, టైరు పగులుటకు, దూర ప్రయాణము ఆపత్తువైనది. యీ రేటులో పెంపొందించుటకు ఫైరస్టోన్ కంపెనీవారికి యీ రైటు ఇచ్చుట పొందుచేయబడుచున్నది. ఫైరస్టోన్ వారిచే నిర్మించిన టైరులు మెరుగుగా ఏడుచుకొనుట.





ఫైరస్టోన్ టైర్లలోని ప్రత్యేకముగు రబ్బరు వారలు, రోడ్డును తాకియుండు ఎక్కువభాగము. యీ లక్షణము ఎలా ఇచ్చిన్నాడీకర ఎక్కువ క్షేమకరమైనది.

రోడ్డు మీద గుంటలు మీరుచు టైరులలో ఎక్కువ గాలి పూరించుట తక్కువ ఎత్తిపోగల యీ ఫైరస్టోన్ సూపర్ బెలూను టైరు కుదిలింపులను స్వల్పముగా తగుటచే పాపులో మనిషిత్వము అవ్వబడుతూంటాడా తగ్గును

యీ టైరు ఎక్కువ దూరము నడుపుటకు మన్నిక కలిగియుండి, మరిమ్మడు అవ్వలను తగించును. వాయిదు కుదిలింపులు స్వల్పముగా తాకుటచే పాపులో మనిషిత్వము అవ్వబడుతూంటాడా తగ్గును

మొదటగా లంకోక ఫైర్‌స్టోన్

Edited' Printed & Published by S. Sambhu Prasad atthe Andhra Patrika Press, No 7 Thambu Chetty St. G T Madras.

బానిస భారతదేశాన్ని బంధాలనుండి విడిపించి స్వతంత్రపథం పట్టించిన భవ్యజీవి

గాంధీ మహాత్ముని అద్భుత జీవిత చరిత్ర

ఆత్మకథ

లేక లేక ఇన్నాళ్లకు తొలిముద్రణం వెలువడింది. త్వరపడండి.

మొదటి సంపుటము వెల 5 రూపాయలు.

(పోస్టు ఖర్చులు ప్రత్యేకము)

మొత్తం సొమ్ము ముందుగా మనియార్డరుద్వారా పంపవలెను. వి. పి. పంపబడవు.

ఆంధ్రగ్రంథమాల, పో. బా. 212, మదరాసు.